


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 02-02-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 122 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం !



## అతిశయాల్లేవ్.. రాబడికి తగ్గట్టే కేటాయింపులు

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

"బడ్జెట్ ప్రవేశపెడితే ప్రభుత్వాలు జనాకర్షక పథకాలను పరిచయం చేయడం సాధారణం. లేదంటే ఉన్న పథకాలకే ఎక్కువ బడ్జెట్ కేటాయించి వాటినే ఓట్లాకర్షక పథకాలుగా మార్చేస్తాయి! కేంద్రం ఈసారి ప్రవేశపెట్టిన పద్దు మాత్రం అందుకు భిన్నంగానే ఉంది. విత్తమంత్రి నిర్మలా సీతారామన్ అంకెల గారడీ, నేల విడిచి సాము చేయనట్టే కనిపిస్తోంది. ప్రజారోగ్యాన్ని మినహాయిస్తే సంక్షేమ పథకాల జాడేమీ లేదు. ఉద్యోగులు, పన్ను చెల్లింపు దారులపై ప్రత్యేక వరాల జల్లేమీ కురిపించలేదు. అత్యంత కీలకమైన అంశాలకే ప్రాధాన్యం ఇచ్చారు. ఆదాయానికి తగినట్టే కేటాయింపు లు చేశారు. కేంద్ర పద్దుపై కొవిడ్ ప్రభావం బాగానే కనిపించింది."

వార్త 4లో...

## అన్ని వర్గాలకు సంతృప్తికరంగా బడ్జెట్

### ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: బడ్జెట్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కొత్త అవకాశాలు కల్పించేలా బడ్జెట్-2021 రూపకల్పన జరిగిందని, అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా ఉందని పేర్కొన్నారు. పారదర్శకతతో కూడిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని హర్షం వ్యక్తం చేశారు. కాగా విపక్షాల ఆందోళనల నడుమ ఆర్థిక మంత్రి నిర్మలా

తరువాయి 2లో..

## ఏపీకి నిరాశ మిగిల్చిన బడ్జెట్

### వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి



న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు నిరాశ మిగిల్చిందని వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ లోక్‌సభాపక్ష నేత మిధున్ రెడ్డి, సహచర పార్టీ ఎంపీలతో కలిసి సోమవారం ఇక్కడి విజయ్ చౌక్‌లో మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిందని ఆయన అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలపై బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారని, ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ కేంద్ర సాయం కోసం ఎదురుచూస్తున్న ఆంధ్రప్రదేశ్‌ను బడ్జెట్‌లో విస్మరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా చూస్తే ఇది తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల బడ్జెట్‌లా ఉందని అన్నారు.

**ఆంధ్రప్రదేశ్ ఊసే లేదు..**

ఎన్నడూ లేనటువంటి బడ్జెట్ వస్తున్న దంటూ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పకుంటూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు గత బడ్జెట్‌లకు

తరువాయి 4లో..

## శాఖల వారీగా కేటాయింపులు

న్యూఢిల్లీ: కరోనా కాలం తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టడంతో దేశమంతా ఆసక్తికరంగా ఎదురుచూసింది. బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. ఎన్నికలు జరిగే నాలుగు రాష్ట్రాలకు కేటాయింపులు అత్యధికంగా జరగడం ప్రధాన అంశం. ఇక మొత్తం బడ్జెట్‌ను పరిశీలిస్తే శాఖలవారీగా కేటాయింపులు ఇలా ఉన్నాయి. ఈ బడ్జెట్‌లో యథావిధిగా అత్యధికంగా రక్షణ రంగానికి కేటాయింపులు దక్కాయి. దాని తర్వాత వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖకు అత్యధిక కేటాయింపులు దక్కిన రెండో శాఖ. రూ.4.78 లక్షల కోట్లు రక్షణ రంగానికి కేటాయించారు. దీనిలో మూలధన వ్యయం రూ.1.35 లక్షల కోట్లు ఉంది. అయితే గతేడాదితో పోలిస్తే మూలధన వ్యయం 19 శాతం పెరగడం గమనార్హం. ఈ విషయమై లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. 15 ఏళ్లలో రక్షణ రంగంలో ఈ స్థాయి మూల ధన వ్యయం లేదని తెలిపారు. ఇక అత్యధిక కేటాయింపులు దక్కిన రెండో శాఖ: వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ.

ఈ శాఖకు రూ. **2,56,948 కోట్లు కేటాయించారు.** హెూం మంత్రిత్వ శాఖ: **రూ.1,66,547 కోట్లు**

**గ్రామీణాభివృద్ధి శాఖ: రూ.1,33,690 కోట్లు , వ్యవసాయ, రైతుల సంక్షేమం: రూ.1,31,531 కోట్లు**

తరువాయి 2లో..


## బడ్జెట్ 2021 ధరలు పెరిగేవి... తగ్గేవి!

ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం కీలక సంస్కరణలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అన్ని రంగాలకూ సమన్యాయం చేసేలా కేంద్ర బడ్జెట్‌ను రూపొందించినట్లు చెప్పారు. బడ్జెట్‌లో కేటాయింపులకు అనుగుణంగా వస్తువుల ధరల్లో తగ్గుదల, పెరుగుదల కనిపిస్తుంది. తాజా బడ్జెట్ నేపథ్యంలో ఏయే వస్తువుల ధరలు పెరుగుతాయో, ఏయే ధరలు తగ్గుతాయో ఓ సారి పరిశీలిస్తే..

**ధరలు పెరిగేవి** : తాజా బడ్జెట్‌తో ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు పెరగనున్నాయి. ఫ్రిజ్‌లు, ఏసీల ధరలు పెరిగే అవకాశముంది. ఎల్ఈడీ బల్బులు, సర్క్యూట్ బోర్డులు, వాటి విడి భాగాలు, సోలార్ ఇన్వెర్టర్స్, సోలార్ దీపాల ధరలకు రెక్కలు రానున్నాయి. మొబైల్ ఫోన్స్, ఛార్జర్లు, లిథియంతో తయారు చేసిన ఫోన్ బ్యాటరీ ధరలు మరింత పెరిగే అవకాశముంది. విలువైన రాళ్లు, రత్నాలు ధరలు కూడా పెరుగుతాయి. ఆటో మొబైల్ విడి విభాగాల ధరలు పెరగవచ్చు. విండ్ స్క్రీన్స్, సిగ్నలింగ్ పరికరాల ధరలు పెరుగుతాయి. ఇంక్ క్యాట్రిడ్జ్‌లు, ఇంక్ స్ప్రే నాజిల్స్, లెథర్ ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి. ముడి సిల్క్, నూలు వస్త్రాల ధరలు పెరుగుతాయి. ప్లాస్టిక్ వస్తువులు, సింథటిక్ వస్తుల ధరలు కూడా పెరిగే అవకాశముంది. వంటనూనె ధరలు పెరుగుతాయి.

**ధరలు తగ్గేవి** : దిగుమతి సుంకాలు తగ్గించనున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో బంగారం, వెండి ధరలు తగ్గనున్నాయి. వ్యవసాయ ఉత్పత్తుల ధరల్లో కాస్త తగ్గుదల కనిపిస్తుంది.

ప్లాటినం, పల్లాడియం ధరలు తగ్గే అవకాశముంది. అంతర్జాతీయ సంస్థల నుంచి దిగుమతి చేసుకున్న వైద్య పరికరాలు, యంత్రాల ధరలు తగ్గుతాయి. ఇనుము, ఉక్కు, రాగి ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. నైలాన్ దుస్తుల ధరలు తగ్గనున్నాయి.



## కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన పైడి శ్రీను కు సన్మానం ..



విశాఖపట్నం : ఇటీవలే రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన పైడి శ్రీను కు 51వార్డు కళింగనగర్ లో సోమవారం సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు పాల్గొని వారి చేతులు మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి గారు, రెయ్యి వెంకటరమణ, వి.ప్రసాద్,పైడి ప్రతాప్,వాసు,రమేష్,శైలేష్,దమయంతి,లక్ష్మణ్,యం.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామమందిర నిర్మాణానికి నిధి సమర్పణ



గాజువాక: నియోజకవర్గంలో జీవీఎంసీ 71 వ వార్డు శ్రీనగర్ కృష్ణాలయంలో బీజేపి 71వ వార్డు అధ్యక్షురాలు పుష్పలత అయోధ్య శ్రీరామజన్మభూమి మందిర నిర్మాణ నిధి సమర్పణకు 11,116 రూపాయల చెక్కును బీజేపి గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి. నరసింగరావు చేతులమీదుగా అందజేశారు. డి ఎన్ వి ఎస్ ఆర్ ప్రసాదరావు పట్నాయక్ 10,116 రూపాయల చెక్కును , గుర్రాల .దేవుడు అప్పారావు 11,116 రూపాయల చెక్కును కరణంరెడ్డి.నరసింగరావు కు అందజేసారు. ఈ సందర్భంగా కె ఎన్ ఆర్ మాట్లాడుతూ అయోధ్యలో చేపడుతున్న రామమందిర నిర్మాణ కార్యక్రమంలో భారతీయులందరూ భాగస్వా మ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 87వ వార్డు లో ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ



గాజువాక: 87వ వార్డు లో రేషన్ వాహనం ద్వారా రేషన్ బియ్యం నిత్య అవసర సరుకులను ఇంటి ఇంటికి పంపిణి కార్యక్రమం చేపట్టారు. 87వ వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి ప్రగడ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం లో లబ్ధిదారులు రేషన్ షాప్ కి వెళ్లి సరుకులు తెచ్చుకోవడం వలన ఇబ్బందులకు గురయ్యేవారని లబ్ధిదారులు మోసపోకుండా, ఖచ్చితమైన తూనికతో, నాణ్యమైన సరుకులు ఇంటివద్దకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించే కార్యక్రమం చేపట్టడం హర్షణీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, గాలి ఆనంద్,ప్రగడ శ్రీనివాస, ఇల్లపు రాము, బడగల రాము, ఆడారి శ్రీను, కాండ్రేగుల కృష్ణ,ప్రగడ శంకర్ రావు, గెద్దాడ పద్మ , కారణం లక్ష్మి,కొన్న నారాయణ, ప్రగడ గోవిందా రాజులు,

మార్పు గోవిందా, బుల్లెట్ రమణ, ఎస్. పాపారావు,ప్రగడ రాము,గుంట్ల శ్రీను, జాజుల శ్రీను, దాసరి అప్పడు,కె. పరిపాలి, వి. ఈశ్వరరావు, డి. రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## విల్లూరి ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : 35 వ వార్డు పూర్ణామార్కెట్ చిన్న దుర్గాలమ్మ గుడి వద్ద వై ఎస్ ఆర్ మాజీ యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసుపల్లి హాజరై కేక్ కటీచేశారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని గుర్తు పెట్టుకొని వారి రుణం తప్పకుండా తీర్చుకుంటానని అన్నారు.35 వ వార్డు లో విల్లూరి చేస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు.ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కి తన తండ్రి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి వల్లే పేద ప్రజలంటే అమితమైన ప్రేమని,వారి సంక్షేమమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. 3850 కిలోమీటర్ల పాదయాత్ర లో పేదల కన్నీళ్లు దగ్గర ఉండి చూశారని అందుకే గడచిన 20 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.జగన్మోహన్ రెడ్డి బాబా సాహెబ్ ఆశయాలతో పుట్టిన నాయకుడని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొండారాజీవ్, బుజ్జి,కండిపిల్లి వరలక్ష్మి, నాయన మళ్ళీ బాబు,నాయన శ్రీను,గౌరీశంకర్, కర్రీ రాము,నమ్మి శ్రీనివాస్, అశోక్,రవనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ 2021 లో విశాఖపట్నంలో మత్స్యకారులకు జెట్టీ నిర్మాణం : బీజేపీ నేత కే.ఎన్.ఆర్



గాజువాక: కేంద్ర మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2021 జనరంజకంగా ఉందని బీజేపి గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి. నరసింగరావు అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై సోమవారం ఆయన స్పందిస్తూ ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ప్రజలకు ఉచితంగా టీకా వేయడానికి 35 వేల కోట్లు కేటాయించారని, అదేవిదంగా ఆరోగ్య రంగానికి 2 లక్షల కోట్లు, 8 కోట్ల మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని అన్నారు. సీనియర్ సిటిజన్స్ 75 ఏళ్ళు దాటిన వారు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు నిచ్చారని,భారత్ మాల ద్వారా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నారని,రైతులకు వ్యవసాయ రుణాల కోసం 16.5 లక్షల కోట్లు,రైల్వే రంగానికి 1.10 లక్షల కోట్లు, విద్యుత్ రంగానికి 3.05 లక్షల కోట్లు,అర్బన్ స్వచ్ఛ భారత్ కి 1.41 లక్షల కోట్లు, దేశ వ్యాప్తంగా మత్యకారులకు 5 జెట్టీలకు నిదులు కేటాయించారని తెలిపారు.

మన విశాఖ జిల్లాకి కూడా మత్యకారులకు ఒక జెట్టీ నిర్మాణానికి విధులు కేటాయించినందుకు దేశ ప్రదాని నరేంద్ర మోదీ , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మన తెలుగుంటి కోడలు నిర్మలా సీతారామన్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## ప్రీ స్కూల్ కు విశేష స్పందన



విశాఖపట్నం : అంగన్వాడీ కేంద్రాల్లో మొదటి రోజు ప్రారంభమైన ప్రీ స్కూల్ కు విశేష స్పందన లభించినట్లు ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సీడీపీఓ రమణకుమారి తెలిపారు. అర్బన్ -1 పరిధి లో 3 నుండి 6 సంవత్సరాల ప్రీ స్కూల్ పిల్లలు 3611 నమోదు కాగ సోమవారం అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ప్రీ స్కూల్ కి 2154 మంది పిల్లలు హాజరయ్యారని అన్నారు. అర్బన్ -1 , ఐదు సెక్టర్ లకు సంబందించి సూపర్ వైజర్ లు అంగన్వాడీ కేంద్రలను పర్యవేక్షిస్తున్నారని తెలుయజేశారు. కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని స్పష్టం చేసారు . అంగన్వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ప్రీ స్కూల్ ప్రారంభమైన నేపథ్యంలో చిన్నారుల తల్లి దండ్రులు తమ పిల్లలను విధిగా అంగన్వాడీ కేంద్రా లకు పంపించాలని ఈసందర్భంగా విజ్ఞ్యప్తి చేసారు .

## బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు కేటాయింపుల్లేవు

### మీడియా సమావేశంలో ఎంపీ సత్యవతి



అనకాపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2021-22 బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి నిరాశజనకంగా ఉందని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బీశెట్టి సత్యవతి స్పష్టం చేశారు. దీనిపై పార్లమెంట్ సమావేశాల్లో తమ వాణిని గట్టిగా వినిపిస్తామని పేర్కొన్నారు. న్యూఢిల్లీ విజయ్ చౌక్ లో సోమవారం మీడియా సమావేశంలో ఏపీ ఎంపీలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కరోనా కష్టంలో కూడా విశేష కృషి చేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశించినంత సాయం లేకపోతే రాష్ట్రం నష్టపోయే అవకాశాలున్నాయన్నారు. విభజన హామీలు నెరవేర్చలేదు సరేసరి. కనీసం రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం పై ఆవేదన వ్యక్తపరిచారు. కరోనా వైద్యంకు సంబంధించి ఆరోగ్య శ్రీ లో కూడా చేర్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశే అని పేర్కొన్నారు. ఏపీలో మొత్తం 16 మెడికల్ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. దానికి కూడా పూర్తిస్థాయిలో కేంద్రం నుంచి నిధులు లేకపోవడం బాధాకరమన్నారు.

కనీస వైద్య అవసరాల కోసం కూడా నిధులు ఇవ్వకపోవడం సరికాదన్నారు. దేశ జనాభాలో సగం ఉన్న మహిళల సాధికారతకు, యువతకు ఉపాధికి సంబంధించి ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు లేని ఈ బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని అన్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డి ల సహాయంతో జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు తమ ఎంపీలందరూ పార్లమెంట్ సమావేశంలో రాష్ట్ర ప్రజల కోసం తమ వాణిని గట్టిగా వినిపిస్తామని స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## అన్ని వర్గాలకు సంతృప్తికరంగా బడ్జెట్

సీతారామన్ వరుసగా మూడోసారి కేంద్ర ఆర్థిక బడ్జెట్‌ను సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఎదురైన విపత్కర పరిస్థితుల నేపథ్యంలో దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ బడ్జెట్ కొత్త ఊతం ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించిన ప్రధాని మోదీ.. ''ఇంతకు ముందెన్నడూ లేని అసాధారణ పరిస్థితులలో కేంద్ర బడ్జెట్ 2021 ప్రవేశపెట్టబడింది. తద్వారా భారత్ ఎంతటి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలదో మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. అన్ని వర్గాలకు మేలు చేకూర్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించాం. రైతుల ఆదాయాన్ని పెంచే అంశాలపై దృష్టి సారించాం. ఇకపై అన్నదాతలు సులభంగా రుణాలు పొందగలుగుతారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన నిధి(అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) సాయంతో ఏపీఎంసీ మార్కెట్లను బలోపేతం చేసేందుకు బాటలు పడ్డాయి. సామాన్యుడిపై పన్ను భారం వేస్తామని అందరూ భావించారు. కానీ అలాంటివేమీ లేకుండా పూర్తి పారదర్శకంగా ఈ బడ్జెట్ ఉంది. యువతకు ఉపాధి కల్పన, సరికొత్త అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకున్నాం'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## శాఖల వారీగా కేటాయింపులు

**రోడ్డు రవాణా, జాతీయ రహదారులు : రూ.1,18,101 కోట్లు, రైల్వేలు: రూ.1,10,055 కోట్లు**
**విద్యా శాఖ : రూ.93,224 కోట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ : రూ.73,932 కోట్లు**
**గృహ, పట్టణ వ్యవహారాల శాఖ : రూ.54,581 కోట్లు**
**కొవిడ్ వ్యాక్సినేషన్‌కు రూ.35 వేల కోట్లు కేటాయించడం విశేషం.**
**స్వచ్ఛ భారత్: రూ.1,41,678 కోట్లు**
**ఆత్మ నిర్భర్ స్వస్థ్ యోజన అనే కొత్త పథకం ప్రారంభించారు. ఈ పథకానికి తొలి కేటాయింపులు రూ.64,180 కోట్లు**

## ప్లాస్టిక్ పెనుభూతంపై పౌరులకు అవగాహన కల్పనకు జివిఎంసి కృషి



విశాఖపట్నం :- నగరాన్ని స్వచ్ఛ విశాఖగా తీర్చిదిద్దేందుకు జివిఎంసి అనేక కార్యక్రమాలు నిరంతరం చేపడుతూ ప్రజలలో మార్పు తెచ్చేందుకు చాలా కృషి చేస్తుంది. ముఖ్యంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో ప్రధాన భూమిక వహిస్తున్న ''ప్లాస్టిక్ వస్తువుల నిషేదంపై'' యుద్ధం ప్రకటిస్తుంది. నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించి పర్యావరణ సమతుల్యాన్ని చేపట్టేందుకు గాను జివిఎంసి ఒకవైపు ప్లాస్టిక్ అమ్మకం దారులపైన తగు చట్టబద్ద చర్యలు చేపడుతూ మరో వైపు ప్రజలలో ప్లాస్టిక్ వాడుక నిషేదానికి పలు రూపాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్య పరుస్తున్నారు. అందులో భాగంగాగానే కొన్ని సాంస్కృతిక సేవా సంస్థల సహకారంతో ప్రజల మధ్య వివిధ రూపాలలో ప్రదర్శనా కార్యక్రమాలు నిర్వహించుటకు జివిఎంసి తగు చర్యలు చేపట్టింది. రసజ్ఞ సేవా సాంస్కృతిక సంస్థ ''ప్లాస్టిక్ భూతం'' అనే వీధి నాటిక రూపంలో సోమవారం నాడు మూడవ జోన్ లోని 19వ వార్డు పరిధిలోగల రాం నగర్, భానోజి నగర్ ప్రాంతాలలో, 20వ వార్డు పరిధిలో దండు బజారు, వెంకటపతిరాజు నగర్ ప్రాంతాలలో ప్రజలను చైతన్యవంతం చేసింది. ఈ నాటికను దండు నాగేశ్వరరావు రచించగా, డా. వి. త్రినాధ రావు దర్శకత్వం చేపట్టారు.

ఇంకా హేమ, అప్పారావు, శ్రీనివాసరావు, గిరిధర్, రమణ, బాలు, గోపి నాయుడు మొదలగు కళాకారులు పాల్గొని నాటకాన్ని రక్తి కట్టించారు. ఈ వీధి నాటక కార్యక్రమంలో జివిఎంసి చీఫ్ మెడికల్ ఆఫీసరు కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది, ఆయా ప్రాంతాల ప్రజలు పాల్గొని నటులకు పూర్తి సహకారం అందించి, ప్లాస్టిక్ నిషేదం పై ప్రతినబూనారు.

## సమయానికి తెరుచుకోని అంగన్వాడీ కేంద్రాలు



నాతవరం : మండలం లోని అంగన్వాడీ కేంద్రాలు సమయానికి తెరుచుకోలేదు. సోమవారం మెనూ అమలులో అనేక అపోహలు నెలకొన్నాయి. పల్స్ పోలియో సర్వే రెండో రోజు కావడంతో కార్యకర్తలు అటు పల్స్పోలియో విధులకు, ఇటు కేంద్రం విధులకు హాజరయ్యే విషయంలో ఇబ్బందులకు గురయ్యారు. కొన్ని కేంద్రాల్లో మెనూ సక్రమంగా పాటించారు. పిల్లలు పూర్తిస్థాయిలో హాజరయ్యారు. మరికొన్ని కేంద్రాలు దీనికి భిన్నంగా ఉన్నాయి. ప్రస్తుతం గ్రామీణ వాతావరణంలో ప్రైమరీ పాఠశాలలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో విద్యార్థిని విద్యార్థులు 90% మంది హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రాలకు అదే పరిస్థితి ఉన్నప్పటికీ పదకొండున్నర గంటలకు కూడా కేంద్రం తెరిచి లేదు.విడ్డూరంగా.50 మంది ప్రీస్కూల్ పిల్లలు ఉన్న కేంద్రం లో వంట చేయలేదు.

మరొక కేంద్రం లో కార్యకర్త,ఆయా ఇద్దరూ.. పల్స్ పోలియో విధులకు వెళ్ళడం విడ్డూరంగా ఉంది.ములగపూడి,బెన్నవరం,వై డి పేట కేంద్రాలు మెనూ పాఠిస్తూ.. ప్రీస్కూల్ నిర్వహించారు. దీనిపై అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిన విషయం.

## హెచ్‌డీఎఫ్‌సీ లేటెస్ట్ ఆఫరింగ్ క్లిక్ 2 ప్రొటెక్ట్ లైఫ్

విశాఖపట్నం : భారతదేశపు ప్రముఖ జీవిత బీమా సంస్థలలో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ తన తాజా ఫ్లాగ్‌షిప్ టర్మ్ క్లిక్ 2 ప్రొటెక్ట్ లైఫ్ను విడుదల చేసిందని కంపెనీ ప్రతినిధి శ్రీనివాసన్ పార్థసారథి తెలిపారు. ఒక వ్యక్తి తన జీవితంలోని వివిధ దశలలో మారుతున్న అవసరాలను తీర్చడానికి ఈ ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. మహమ్మారి వ్యక్తుల ఆలోచనా విధానంలో జీవిత బీమాపై మార్పు తీసుకువచ్చిందన్నారు. టర్మ్ ఇన్సూరెన్స్ ప్రతి వ్యక్తి ఆర్థిక ప్రణాళికలో ఒక ముఖ్యమైన అంశంగా మారిందని వివరించారు. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ క్లిక్ 2 లైఫ్ లో మూడు ప్రధాన ఎంపికలు ఉన్నాయన్నారు. అందులో మొదటిది లైఫ్, క్రిటికల్ అనారోగ్యం ఆటో - బ్యాలెన్స్ అన్నారు.

## ఇంటివద్ద కే రేషన్ కార్యక్రమం ప్రారంభం



మధురవాడ : జీవీఎంసీ జోన్ 1 పరిధి 7వ వార్డు 59 వ సచివాలయ సంబంధించి చంద్రంపాలెం లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇంటి వద్దకే రేషన్ కార్యక్రమంలో భాగంగా రేషన్ వాహనం తో ఇంటికే రేషన్ సరుకులను లబ్ధిదారులకు స్థానిక వైఎస్ఆర్సీపీ నేతల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ ఇప్పటి వరకు లబ్ధిదారులు రేషన్ షాప్కి వెళ్లి గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి రేషన్ తీసుకోవాల్సి వచ్చేదని, దీని కోసం వారు ఒక రోజు పనిని కూడా కోల్పోవాల్సి వచ్చేదనీ అన్నారు.అయితే ప్రభుత్వమే ఇంటింటికి వాహనాల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడంతో రేషన్ తీసుకోవడం చాలా సులభతరమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, కార్పొరేటర్ అభ్యర్థి పోతిన లక్ష్మి పరమేశ్వరి, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, వి.ఆర్.ఓ. పి.కామేశ్వరి, ఆర్.పి సూర్యకళ, సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే




పెదగంట్యాడ : పెదగంట్యాడ ఇండస్ట్రీయలిస్ట్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ (పివా) ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తలు చేపట్టిన నిరాహార దీక్షలు రెండో రోజుకి చేరుకున్నాయి. శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలు చేస్తున్న దీక్షలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. 24 గంటలూ రవాణా సౌకర్యం ప్రధాన డిమాండ్ గా ఉందని ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విషయాన్ని రాజ్యసభ సభ్యులు,జిల్లా మంత్రి,జిల్లా కలెక్టరేట్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మద్ది శంకరరెడ్డి, బొడ్డు నరసింహ పాత్రుడు, దొడ్డి రమణ, తిప్పల నితేష్ రెడ్డి తుంపాల తాతారావు, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సత్య నారాయణ, ఆది నారాయణ రెడ్డి, రఘు, చీకటి సత్యనారాయణ, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న ను దర్శించుకున్న ప్రముఖులు




సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ దంపతులు మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్జేసీ డి.భ్రమరాంభ తదితరులు సోమవారం నాడు దర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలుకగా అంతరాలయంలో ప్రత్యేకపూజలు అనంతరం కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. అనంతరం వైధికులు వేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇంటింటికీ రేషన్

విశాఖపట్నం : ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ 'అమలును జీవీఎంసీ జోన్4లో ఎంఆర్ ఓ అప్పలరాజు పరిశీలించి డిపో డీలర్ లకు ట్రక్ డ్రైవర్లకు, వాలంటీర్లకు సూచనలు చేశారు. రేషన్ ట్రక్ లలో ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలను, బియ్యం, పంచదార, నాణ్యత ను పరిశీలించారు. వాలంటీర్లు, డెలివరీ ట్రక్ డ్రైవర్లు సమన్వయము తో పనిచేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో నోడల్ విఆర్ఓ పి.వి కిరణ్ కుమార్, విఆర్ఓ రాజేష్, వాలంటీర్స్ పొట్టినాగమని పాల్గొన్నారు.

## మొదటిరోజే మొరాయించిన సర్వర్లు




గోపాలపట్నం : ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి రేషన్ కార్య క్రమంలో అపశృతి చోటు చేసుకుంది మొదటి రోజే సర్వర్లు మొరాయించాయి చాలాచోట్ల సర్వర్లు పని చేయటం మానేశాయి.

ఉదయం ఆరు గంటలకే రేషన్ సప్లై చేసే వాహనాలు రేషన్ డిపో కి చేరుకున్న అక్కడ నుండి సప్లై చేసే ప్రాంతాలకు చేరుకోవడానికి అవకాశం లేకుండా పోయింది కారణం సర్వర్ల లోపం రేషన్ సరుకును వాహనా లకు ఎక్కించే ముందు సం బంధిత వాహనం డ్రైవర్ వేలిముద్రలు సర్వర్ ద్వారా తీసుకుని వాహనా లకు లోడ్ చేస్తారు తరువాత ఇంటింటికి రేషన్ సప్లై చేస్తారు. సర్వర్ పని చేయక పోవడంతో వాహనాలకు రేషన్ సరుకు లను ఎగుమతి చేసే అవకాశం లేకుండా పోయింది దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోయాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి రేషన్ ఈ కార్య క్రమంలో మొదటి రోజే అపశృతి చోటు చేసుకుందని డీలర్లు వాహనం డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇంటి వద్దకే రేషన్ వస్తుందని ఇళ్ల వద్ద ఎదురు చూస్తున్న మహిళలకు చివరకు నిరాశ ఎదురైంది.

## స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు 60వ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





విశాఖపట్నం : స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావుగారి 60వ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం స్థానిక జిల్లాపరిషత్ కూడలి లోగల అంకోసా హాలునందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) విచ్చేశారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీనినవాస్ కుమారుడు శ్రీవత్సవ మాట్లాడుతూ శ్రీనివాస్ గారికి పుట్టినరోజు వేడులంటే ఇష్టముండేది కాదని, ఎల్లపుడూ నిరాడంబరంగా ఉండడం అంటేనే ఆయనకు ఇష్టమని అందుకే ప్రతి ఏటా ఆయన జయంతిని పురస్కరించుకుని పార్టీ కార్యక్రమాల కన్నా సేవాకార్యక్రమాలే పెద్దపీట వేస్తామని అందుకు మా కుటుంబ సభ్యులతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మాకు మద్దతు తెలపడం మాకు ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్య అతిథి అవంతి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ద్రోణంరాజు శ్రీనివాస్ గారు అజాత శత్రువు అని, ఏ పార్టీవారితోనైనా అందరితో కలిసి పోయేవారని, ఎలా బ్రతికేమన్న దానికన్నా ఎందరి హృదయాలలో నిలిచామన్నదే ముఖ్యమని అన్నారు. అందుకే ఆయన జయంతి సందర్భంగా సేవాకార్యక్రమాలు చేయడం చాలాబాగుందని ద్రోణంరాజు శ్రీవత్సవను అభినందించారు. ప్రతీఏటా ఇలాగే జరపాలని దానికి తమవంతు మద్దతు అలాగే ప్రియతమ ముఖ్యమంత్రి ఆశీస్సులు ఎల్లపుడూ ఉంటాయని అన్నారు. హాజరైన శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మా ఇద్దరిమధ్య వివిధ కార్యక్రమాలలో మాటల యుద్ధం జరిగేదని కానీ బయటకు వచ్చిన వెంటనే ఆయన ఆప్యాయంగా గణేష్ ఇది పార్టీపరంగానే కాని మనమద్యవైరం కాదని అనేవారని గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు కె.కె రాజు, అక్రమాని వెంకటరావు, తిప్పల దేవన్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు తైనాల విజయ్ కుమార్, యస్.ఎ. రెహమాన్, ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సంఘం చైర్మెన్ కోలా గురువులు, రెల్లి కార్పొరేషన్ చైర్మెన్ వడ్డాది మధుసూదన్, రాష్ట్ర బి.సి. కమిషన్ సభ్యులు ఫక్కిదివాకర్, మాజీడిప్యూటి మేయర్ దాడి సత్యన్నారాయణ, మాజీ వుడా చైర్మెన్ పి.ఎస్.ఎన్. రాజు,రాష్ట్ర వై.ఎస్.ఆర్. పార్టీ సెక్రటరీ రవిరెడ్డి తూర్పు నియోజక వర్గ నాయకులు అక్కరమాని వెంకటరావు, మాజీ చైర్మెన్లు, మాజీ కార్పొరేటర్లు, ద్రోణంరాజు అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. అనంతరం ద్రోణంరాజు శ్రీనివాసరావు జ్ఞాపకార్థం ముద్రించిన క్యాలండర్ను హాజరైన అతిథుల సమక్షంలో అవంతి శ్రీనివాస్ ఆవిష్కరించారు.

## పెదయాతపాలెం లో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు



సబ్బవరం : మండలంలోని ఆరిపాక పంచాయతీ లోని పెదయాతపాలెం గ్రామంలో ఆదివారం శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థం సందర్భంగా పెదయాతపాలెం త్రిబుల్ వన్ యూత్, విశ్వ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ వాలిబాల్ క్రీడా పోటీల్లో 18 టీమ్ లు పాల్గోనడం జరిగింది. ప్రథమ స్థానంలో ఆరిపాక-1 , ద్వితీయ స్థానంలో ఆరిపాక-2, తృతీయ స్థానంలో చిన యాతపాలెం నిలిచాయి. బెస్ట్ ప్లేయర్ గా బండారు పండు నిలిచాడు. పెదయాతపాలెం త్రిబుల్ వన్ యూత్,విశ్వ యూత్ సభ్యులు ఈ క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి



గాజువాక: న్యూపోర్ట్ పోలీ స్టేషన్ పరిధి పెద గంట్యాడ మండలంలోని గొంతినవాణి పాలెంకు చెందిన చిల్లా పైడి తల్లి (33) కడుపునొప్పి తాళ లేక ఇంట్లో ఉరి వేసుకొని మృతిచెందాడు. సోమవారం వెలుగుచూసిన ఘటన తో స్థానికులు, కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచార మందించడంతో న్యూ పోర్ట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డిసిసిబి, సిఈఓ డివిఎస్ వర్మకు అభినందనల వెల్లువ


జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకుంటున్న డిసిసిబి, సిఈఓ, డివిఎస్ వర్మ

చోడవరం : 72 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) సీఈఓ, డివిఎస్ వర్మ కు ప్రతిభా పుర స్కారం లభించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. డిసిసిబి గోపాల పట్నం డిప్యూటీ జనరల్ మేనే జర్ బొడ్డేడ శ్రీనివాస రావు, శరగడం వెంకట సాయికృష్ణ, భూపతిరాజు శ్రీనివాస రాజు తదితరులు సీఈఓ వర్మ కు పుష్పగుచ్ఛాలు అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.


## పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన నర్సీపట్నం సబ్ కలెక్టర్ ఎన్.మౌర్య



నర్సీపట్నం : గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా నర్సీపట్నం డివిజన్ పరిధిలో రెండవ దశ నోటిఫికేషన్ ఫిబ్రవరి 2 వ తేదీ నుండి 4వ తేదీ వరకు నామినేషన్లు జరగనున్న నేపథ్యంలో నర్సీపట్నం సబ్ కలెక్టరు ఎన్ మౌర్య మాకవరపాలెం మండలం వజ్రగడ గ్రామంలో సందర్సించినసందర్భంగా సబ్ కలెక్టరు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ వేసే అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద నివృత్తి చేసుకోవచ్చన్నారు. అదే విధంగా ఎన్నికల కు సంభందించి ఏమైనా సమస్యలు ఉంటే సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ఫోన్ నంబర్లకు (7731803255, 8465013255) ఫిర్యాదు చేయవచ్చునన్నారు.

# తెదేపా గూటికి వైసీపీ నాయకులు

### ఎమ్మెల్యే సొంత గ్రామంలోనే వలస బాట



పాడేరు : స్థానిక ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి వలసలు మొదలవుతున్నాయి. అన్ని పార్టీలు ఎన్నికల కు సమయతమవుతున్న వేళ ఎమ్మెల్యే సొంత గ్రామం నుంచి పలువురు వైసీపీ నేతలు తెదేపాకు వరుస కడుతున్నారు. సోమవారం మాజీ మంత్రి కిడారీ శ్రావణ్ కుమార్ పెద బయలు మండలంలో పర్యటించారు. ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల లోకి తీసుకుని వెళ్లి వాటిని ఓటుబ్యాంక్ గా మాలచుకొవ్వాలని సూచించారు. తెదేపా తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు శ్రావణ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో లకే రామన్న దొర. సిపిఐ మండల అధ్యక్షుడు కూడ నరసింగరావు. ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్షుడు కటారి సూరిబాబు వైఎస్ఆర్ సీపీ కీళ్లో సిద్దేశ్వర రావు. వైఎస్ఆర్ సీపీ కటారి చంటిబబు. వైఎస్ఆర్ సీపీ లకే నాగేశ్వరరావు.వైఎస్ఆర్ సీపీ సింలయీ సూరిబాబు వైఎస్ఆర్ సీపీ తైసాభు మత్యారాజు. వైఎస్ఆర్ సీపీ కొర్ర రాంబాబు. వైఎస్ఆర్ సీపీ లు ఉండగావీరిని సీకారీ సుకుమారి మండల అధ్యక్షరాలు కటారి బలంనాయుడు. ఎంపిటిసి అభ్యర్థి లకే రాజారావు. సర్పంచ్ అభ్యర్థి కూడా కోటేశ్వరరావు. శీకరీ జగన్నాథరావు లు పార్టీలోకి చేర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తో పాటు కూడా వెంకటరావు. ప్రెమకర్. సాగర్. మహేష్. తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పెరిగిన అంతరాలు

ప్రపంచంలోని ఆర్థిక అంతరాలు, వాటి పర్యవసానాల గురించి అంతర్జాతీయ చారిటీ ట్రస్ట్ 'ఆక్స్‌ఫామ్' ఏటా విడుదల చేసే నివేదిక ఈ సారి కరోనా నేపథ్యంలో భీతిగొలిపే విషయాలను వెల్లడించింది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశమైన రోజునే 'ఆక్స్‌ఫామ్' అనేక చేదు నిజాలను బయటపెట్టింది. కరోనా కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అంతరాలు ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయాయని తెలిపింది. ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధా నాల మూలంగా ఇప్పటికే ఆర్థిక వ్యత్యాసాలు సర్వత్రా పెరిగాయి. కానీ కరోనా కష్టకాలంలో ఈ అంతరాలు మరింతగా పెరగడమే ఆశ్చర్యకరం. ఈ ఆర్థిక అసమానతలు పెరిగిపోతే సామాజిక అనిశ్చితి ఏర్పడుతుందనేది చారిత్రక సత్యం.

దేశదేశాల్లో విజృంభిస్తున్న కరోనాను 'సోషలిస్ట్ వైరస్' అని కొందరు చమత్కరించారు. ప్రాంతం, లింగభేదం లేకుండా, ధనిక- పేద, తారతమ్యం లేకుండా అందరినీ పీడిస్తున్నదని ఈ విధంగా అభివర్ణించారు. కానీ లాక్‌డౌన్ కాలంలో ప్రపంచమంతా అతలాకుతలమై ప్రజలంతా జీవన్మరణ సమస్యలతో అల్లాడితే, కొద్దిమంది కుబేరులు మాత్రం తమ సంపదను మరింతగా పోగేసుకున్నారు. ప్రపంచవ్యాప్త పరిస్థితి ఎలా ఉన్నా, మన దేశంలో కరోనా తీవ్రంగా చెలరేగిన కాలంలో కోట్ల మంది జీవనోపాధి కోల్పోయారు. కానీ ఇదే సమయంలో ఒక బడా పారిశ్రామికవేత్త సంపాదన గంటకు 90 కోట్లు. ఆయన ఒక సెకనులో పొందే ఆదాయం కోసం సాధారణ కార్మికుడు మూడేండ్లు కష్టపడాల్సి ఉంటుంది. దేశంలోని వందమంది కుబేరుల వద్ద 12,97,822 కోట్ల మేర అదనపు సంపద పోగుపడింది. దీన్ని దేశంలోని నిరుపేదలైన 13.8 కోట్ల మందికి ఒక్కొక్కరికి 94 వేల చొప్పున పంపిణీ చేయవచ్చు.

కొవిడ్ మహమ్మారితో తలెత్తిన సామాజిక, ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దటం కోసం దేశాలన్నీ ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలతో ప్రజలను ఆదుకోవాలని కొన్ని నెలల కిందటే ఐఎంఎఫ్ సూచించింది. పేదలను ఆదుకోనట్టయితే సామాజిక అశాంతి నెలకొని విపరీత పరిణామాలు సంభవిస్తాయని హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే అనేక దేశాలు ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీలను ప్రకటించాయి. మన దేశంలోనూ ఆత్మనిర్భర్ పథకం పేర 20 లక్షల కోట్ల ఆర్థిక ప్యాకేజీని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇందులో పేదలకు అందినవి రెండు లక్షల కోట్లేనని తెలుస్తున్నది. కరోనా నేపథ్యంలో నెలకొన్న ఆర్థిక అనిశ్చితిని తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు చేపట్టాలె. భారీగా దెబ్బతిన్న వ్యాపారరంగం గాడిన పడాలన్నా, ప్రజల కొనుగోలుశక్తి పెంచడం అవసరం. పేదలకు ఆర్థిక తోడ్పాటు అందించడానికి ప్రత్యేక విధానాలను అమలుచేయాలి. రాష్ట్రాల సంక్షేమ పథకాలు సజావుగా సాగేవిధంగా సహకరించాలి.



31వ వార్డులో బొడ్డునాయుడు తోట ఏరియాలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వార్డ్ పర్యటనలో భాగంగా గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు బి. ఫామ్ ఇచ్చిన 31వ వార్డు టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి మరియు వార్డు అధ్యక్షులు శ్రీ దొడ్డి బాపు ఆనంద్ గారు తన వార్డు కమిటీ సభ్యులతో సంబంధిత రోడ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా దొడ్డి బాపు ఆనంద్ మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులను రోడ్డు మరమ్మతులు మరియు కొత్త రోడ్లు వేయించాలని పత్రికాముఖంగా కోరడం జరిగింది. పర్యటనలో భాగంగా వార్డు సెక్రటరీ గారి రాంబాబు ,నవీన్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం!

దిల్లీ: రైతుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పునరుద్ఘాటించారు. కనీస మద్దతుధర ఎప్పటికప్పుడు పెరుగుతుందన్నారు. పార్లమెంట్‌లో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతామని భరోసా ఇచ్చారు. 15వ ఆర్థిక సంఘం సూచనల ప్రకారం కేంద్ర పథకాల హేతబద్ధీకరణ ఉంటుందని చెప్పారు.

గతంతో పోల్చుకుంటే వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెరిగాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. 2013- 14 ఆర్థిక సంవత్సరంలో గోదుమ రైతులకు రూ.33,874 కోట్లు చెల్లించగా.. 2019-20లో రూ.62,802 కోట్లు, 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.75,060 కోట్లు చెల్లించామన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలోనూ మరింత పెరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ కొనుగోళ్ల వల్ల 2019-20లో 35.57 లక్షల మంది, 2020-21 ఆర్థిక సంవత్సరంలో 43.36 లక్షల మంది గోదుమ రైతులు లబ్ధి పొందారన్నారు.

**వరి రైతుల విషయంలో ఉదారత**

వరి సాగు చేస్తున్న రైతుల విషయంలోనూ కేంద్రం ఉదారంగా వ్యవహరిస్తోందన్నారు. 2013-14 ఆర్థిక సంవత్సంలో వరి రైతులకు రూ.63,928 కోట్లు చెల్లించగా.. 2019-20లో 1,41,930 కోట్లు చెల్లించామన్నారు. రానున్న అర్థిక సంవత్సరంలో దీని విలువను రూ. 1,72,752 కోట్లకు పెంచే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి వివరించారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించిన నిధుల వల్ల లబ్ధి పొందిన వరి రైతుల సంఖ్య 1.24 కోట్ల నుంచి 1.54 కోట్లకు పెరిగిందని నిర్మలమ్మ గుర్తు చేశారు.

పప్పుధాన్యాలపై 40 రెట్లు

పప్పు ధాన్యాలపైనా గతంలో కంటే ఎక్కువ మొత్తంలోనే ఖర్చు చేసినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ.236 కోట్లు ఖర్చు చేస్తే 2019-20లో రూ.8,285 కోట్లు, 2020-21లో రూ.10,530 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2013-14తో పోల్చుకుంటే దీని విలువ దాదాపు 40 రెట్లు పెరిగిందని ఆమె వివరించారు. పత్తి రైతులకు కూడా సరైన ప్రోత్సాహకాలు అందించామని, వీరికి 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 90 కోట్లు చెల్లిస్తే.. 27జనవరి 2021 వరకు రూ.25,974 కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

గ్రామీణ ప్రజలకు సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన సర్వే ఆఫ్ విలేజెస్, మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్‌డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్ (స్వామిత్వ) పథకంలో భాగంగా ఇప్పటి వరకు 1,241 గ్రామాల్లోని 1.80 లక్షల మంది యజమానులు భూ హక్కు కార్డులను పొందారని, రానున్న ఆర్థిక సంవత్సరంలో దేశంలోని అన్ని రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ ఈ పథకాన్ని అమలు చేసే దిశగా చర్యలు చేపడతామని మంత్రి వెల్లడించారు.

16.5 లక్షల కోట్లు రుణాలిస్తాం

రైతులకు సరైన సమయంలో రుణాలు అందించేందుకు అవసరమైన చర్యలను కేంద్రం చేపడుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ 16.5 లక్షల కోట్లు రుణాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధిని కూడా రూ.30 వేల కోట్ల నుంచి రూ. 40 వేల కోట్లకు పెంచినట్లు ఆమె వివరించారు. నాబార్డ్ కింద విడుదలవుతున్న రూ.5000 కోట్ల మైక్రో ఇరిగేషన్ నిధులను రూ.10,000 కోట్లకు పెంచుతున్నట్లు వివరించారు. వ్యవసాయ మార్కెట్‌లోకి ఈనామ్ తీసుకొచ్చిన పారదర్శకతను దృష్టిలో ఉంచుకొని 1000 మండీలను ఈనామ్‌తో అనుసంధానం చేస్తామన్నారు. తేయాకు తోటల కార్మికుల కోసం రూ. 1000 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు.

# ఏపీకి నిరాశ మిగిల్చిన బడ్జెట్

ఏమాత్రం భిన్నంగా లేదన్నారు. జాతీయ రహదారుల ప్రాజెక్ట్‌లకు సంబంధించి తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల అసెంబ్లీలకు త్వరలో ఎన్నికలు జరగనున్నందున వాటికి వేల కోట్ల రూపాయల విలువైన రోడ్ల ప్రాజెక్ట్‌లను బడ్జెట్‌లో ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం మొండి చేయి చూపించారని అన్నారు. అలాగే మెట్రో రైల్ విషయానికి వస్తే... కొచ్చి, బెంగుళూరు, చెన్నై, నాగపూర్‌లలో మెట్రో రైల్ కోసం వేల కోట్లు కేటాయించారు. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో రైల్ కావాలని అడుగుతున్నాం. కానీ దాని గురించి బడ్జెట్లో ప్రస్తావన కూడా లేకపోవడం శోచనీయమని అన్నారు. అలాగే ఆత్మనిర్భర్ భారత్ ప్రాజెక్టు విషయంలో ఆత్మనిర్భర్ ఆంధ్రప్రదేశ్ ఊసే లేదని అన్నారు.

పోలవరం ప్రాజెక్ట్ విషయంలో రూ. 55,656 కోట్ల సవరించిన అంచనాల గురించి కూడా బడ్జెట్‌లో చెప్పలేదు. దీని మీద నెలకొన్న అస్పష్టతను తొలగించే ప్రయత్నం బడ్జెట్‌లో చేయలేదు. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసంపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని అన్నారు. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి రాష్ట్రంలో కొత్త రైల్వే ప్రాజెక్టులు ఏవీ ప్రకటించలేదు. ఖరగ్‌పూర్ నుంచి విజయవాడ, నాగపూర్ నుంచి విజయవాడ సరుకు రవాణా కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. కానీ దానివల్ల రాష్ట్రానికి ఒరికే ప్రయోజనం ఏమీ ఉండదు. కడప-బెంగుళూరు రైల్వే లైన్‌కు నిధులు కేటాయించాలని ఇప్పటికి అనేకమార్లు అడిగాం. ఆ కేటాయింపులపై ప్రస్తావన లేదు. ఉద్యానవన పంటల రవాణా కోసం మరిన్ని కిసాన్ రైళ్లు అడిగాం. దేశం మొత్తంమీద 11.8% పండ్లు ఆంధ్రప్రదేశ్‌లోనే పండుతాయి. కాబట్టి దేశంలోని వివిధ నగరాలకు వాటిని త్వరితగతిన రవాణా చేసేందుకు ఎక్కువ కిసాన్ రైళ్లు నడపాలని ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రాన్ని అడుగుతూ వచ్చారు. బడ్జెట్‌లో దాని ప్రస్తావనే లేదని విజయసాయి రెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా విషయంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, ఈనాటి బీజేపీ ప్రభుత్వానికి కానీ మొదటి నుంచి ఆసక్తి లేదన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. హోదా విషయాన్ని కేంద్రం 14, 15వ ఆర్థిక సంఘాలపై నెట్టివేస్తూ వచ్చిందని అన్నారు.

**బడ్జెట్ విషయంలో వైయస్ఆర్‌సీపీ డిమాండ్స్..**

దేశవ్యాప్తంగా నాలుగు వైరాలజీ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. అందులో ఒక వైరాలజీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని వైయస్ఆర్‌సీపీ పార్లమెంటరీ సభ్యులంతా కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. దేశంలో ఏడు టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. వాటిలో ఒకటి రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. విస్టాడోమ్ రైల్వే బోగీలు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. విశాఖపట్నం-అరకు మధ్య మరిన్ని విస్టాడోమ్ కోచ్‌లు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధాన్యం ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు కేంద్రం చెల్లించాల్సిన రూ.4,282 కోట్లు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని 13 జిల్లాలను త్వరలోనే 26 జిల్లాలుగా ఏర్పాటు చేసే దిశగా ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి ప్రతి జిల్లాలో ఒక కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు విజయసాయి రెడ్డి చెప్పారు. అంతర్రాష్ట్ర నదుల అనుసంధానం అనేది చాలా ప్రధానమైన అంశమని ముఖ్యమంత్రి శ్రీ జగన్ మొదటి నుంచి చెబుతున్నారు. నదులన్నింటినీ అనుసంధానం చేసిన పిమ్మట టెలిమెట్రీ పరికరాల సాయంతో ప్రతి 15 రోజులకు ఒకసారి నదులలో ప్రవాహాన్ని అంచనా వేసి ఆయా రాష్ట్రాల భౌగోళిక విస్తీర్ణత ప్రాతిపదికగా నదీ జలాలని కేటాయించాలన్నది మా ప్రభుత్వ విధానం. దాన్ని అనుసరించాలని విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పన్నుల సంస్కరణల విషయానికి వస్తే.. ఒక లక్షరూపాయలకు స్టాండర్డ్ డిడక్షన్ పెంచాలనేది మా డిమాండ్. దాన్ని కూడా ఈసారి బడ్జెట్‌లో పరిగణలోకి తీసుకోలేదు. బడ్జెట్‌లో ఒకే ఒక్క ఆశాజనకమైన అంశం కనిపిస్తోంది. కరోనా వ్యాక్సిన్‌అభివృద్ధి, పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.35,000 కోట్లు ఖర్చు పెడుతోంది. అంతే తప్ప ఈ బడ్జెట్ వలన ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. కరోనా నేపథ్యంలో అభివృద్ధికాముక బడ్జెట్ కావాలి కానీ సర్వసాధారణ బడ్జెట్ అవసరం లేదు. అప్పు చేసి అయినా డబ్బును చెలామణిలోకి తెస్తే ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారు. అభివృద్ధి అనేది అప్పుడే సాధ్యమౌతుందని అన్నారు. ఈస్టర్న్ రైల్వే కారిడార్‌లో ఖరగ్‌పూర్ - విజయవాడ వరకు సరుకు రవాణా కారిడార్ వేశారు. దీంతో మేం సంతృప్తి పడటం లేదని అన్నారు. బడ్జెట్‌లో విశాఖపట్నంకు ఫిషింగ్ హబ్ కేటాయించారు. కానీ ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 8 ఫిషింగ్ హార్బర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దాంతో పోల్చి చూసుకుంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఒక ఫిషింగ్ హార్బర్ ఏమాత్రం సరిపోదని అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి.. పీఎం కిసాన్- రైతు భరోసా కింద ప్రతి రైతుకు సీఎం శ్రీ జగన్ గారు రూ.13,500 ఇస్తున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.6,000 మాత్రమే ఇస్తోంది. ఆ మొత్తాన్ని రూ.10,000లకు పెంచాలని విజ్ఞప్తి చేయటం జరిగింది. రాష్ట్రంలో 65% ప్రజలు వ్యవసాయ ఆధారిత పనులపై జీవిస్తున్నారు. పీఎం కిసాన్ కేటాయింపుల్లో ఏమాత్రం మార్పు లేదు. దీన్ని రూ.10,000 పెంచాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్‌లో 1350 వ్యాధులు మాత్రమే కవర్ అవుతుంటే.. సీఎం శ్రీ జగన్ గారు రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీలో 2,434 వ్యాధులు కవర్ అవుతాయి. దీనినిబట్టి ఆరోగ్యశ్రీ ఎంతో ఉత్తమమైనదని తెలుస్తోంది. ఆరోగ్యశ్రీలా ఆయుష్మాన్ భారత్ కూడా అన్ని వ్యాధులు కవర్ చేయాలని కోరారు.

దేశంలో నిరుద్యోగ శాతం డిసెంబర్ 2020 నాటికి 38.7 మిలియన్లుగా ఉంది. గతేడాదితో (2019) పోల్చి చూస్తే 27.4 మిలియన్లుగా ఉంది. నిరుద్యోగ శాతం 11.3 మిలియన్లు పెరుగుదల కనిపిస్తోంది. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని తగ్గించటానికి సీఎం శ్రీ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లు, సెక్రటేరియట్ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ప్రత్యేకంగా పెట్టుకోవటం జరిగింది. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వచ్చేలా రాష్ట్రం ముందుకు వచ్చిందని అన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద పని దినాలను 100 నుంచి 150 రోజులకు పెంచాలని కోరుతున్నాం. కానీ బడ్జెట్‌లో దాని గురించి ఎటువంటి ప్రస్తావన లేదని చెప్పారు. ఈ బడ్జెట్ చాలా నిరాశజనకంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఎంపీలు ఆశించిన స్థాయిలో ఈ బడ్జెట్‌లేదు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం అన్నారాయన. దీనిని కేంద్ర బడ్జెట్ అని పిలిచే బదులు. వెస్ట్ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ బడ్జెట్ అని చెప్పుకోవచ్చు. బడ్జెట్‌ను పరిశీలించి చూస్తే ఇది మిగతా రాష్ట్రాలకు వర్తించదేమో అన్న అనుమానం కలుగుతోందని అన్నారు.

## గుడిని కూల్చిన 'రియల్' మాఫియా


రియల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశం

గుడి నిర్మాణ పనులు చేపట్టిన దాడి జయవీర్



అనకాపల్లి : రియల్ మాఫియా దాటికి దేముడితో పాటు, గుడి సైతం రాత్రికి రాత్రే మాయం చేసిన సంఘటన అనకాపల్లిలో సంచలనం సృష్టించింది. స్థానిక రింగ్ రోడ్డు చైతన్య కాలేజ్ ఎదురుగా 35 సంవత్సరాల చరిత్ర కలిగినజిరాయితీ స్థలంలో ఉన్న గౌరీ సంపత్ వినాయక ఆలయం జేసీబీలతో కూల్చివేసిన పునాదులను సైతం సుమారు రెండు అడుగుల మేర తవ్వేసి క్రషర్ డస్ట్ తో చదును చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.. రాత్రికి రాత్రే వినాయకుని గుడి పెంటకోట సుబ్రహ్మణ్యం కన్స్ట్రక్షన్ బిల్డర్స్ కూలగొట్టడం జరిగింది .. ఆ సంఘటన స్థలాన్ని శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ పరిశీలించి ఘటనకు కారణమైన సుబ్రహ్మణ్యం బిల్డర్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు అమర్నాథ్ ఆదేశాలు జారీ చేశారు అదే స్థలంలో యధావిధిగా గుడిని నిర్మింప చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది రాష్ట్రంలో దేవాలయాల పై జరుగుతున్న దాడుల నేపథ్యంలో దీనిని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదని చెప్పడం జరిగింది.. ఇలా ఉండగా కూల్చివేసిన గుడి నిర్మాణ పనులను వైసీపీ నాయకులు దాడి జయవీర్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకి రామ రాజు, సూరిశెట్టి రమణ అప్పారావు, పలకా రవి, జాజుల రమేష్, కొణతాల మురళి కృష్ణ, విల్లూరి శివ సూరి, బొడ్డేడ శివ, ఆళ్ల నాగేశ్వరరావు, పాలమరసెట్టీ మురళికృష్ణ, సకల గోవింద్, కోరుకొండ రాఘవ, కోటిపల్లి జేజిబాబు, దేముడు, వీరబాబు, ఏడువాకల నారాయణరావు, ఉగ్గిన అప్పారావు, ఆడారి గోపి శీను, హరిబాబు, డొంక సత్య, లోకేష్, పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...





# రామాయణం: సీతాదేవి వ్యక్తిత్వం.. ప్రత్యేకత

క్షమ..దయ...ధైర్యం...వివేకం...ఆత్మాభిమానం కలబోసిన ఉదాత్తమైన స్త్రీ పాత్ర సీత'. సతీ లేనిదే రామాయణం లేదు. సీత లేకుండా రాముని జీవితాన్ని అసలు ఊహించలేము. కాబట్టే రామాయణ ఇతిహాసంలో ఆమె పాత్రపై ఎందరో మహానుభావాలు మరియు మేథావులు పరిశోధనలు కూడా చేశారు. సీతలోని సుగుణాలు నేటి మగువలకు ఎంతో ఆదర్శం. ఆమె చరితం ఓ స్ఫూర్తిదాయకమైన కథాసాగరం. రామాయణంలో ఏ ఘట్టం తీసుకున్నా సీత గుణగుణాలు ప్రతి ఒక్కరికీ ఎంతో ఆదర్శప్రాయంగా నిలుస్తాయి... ధర్మమూర్తి: సీత ఒక ఇల్లాలిగా తన భర్త బాధ్యతలో, కర్తవ్య దీక్షలో తను కూడా పాలుపంచుకొని ఆదర్శ గృహిణిగా మారిన మహాసాధ్వి సీతాదేవీ'. రాముడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి అరణ్యవాసానికి వెళ్లినప్పుడు తన భర్త అడుగుజాడల్లో తనూ నడిచి, అతని కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి సిద్దమైన ధర్మపత్నిగా తన ధర్మాన్ని నిర్వర్తించింది. దయాశీలి: పేదవారిని ఆదరించి అన్నం పెట్టాలన్న దయాగుణం గల స్త్రీమూర్తి సీత. అదే భావనతో తనింటికి మారువేషంలో బిక్షాటన వచ్చిన రావణుడికి లక్ష్మణరేఖ దాటి మరీ భిక్షం వేసిన దయామూర్తి ఆమె. తన రక్షణ కోసం పెట్టుకున్న నియమం కన్నా దానమే గొప్పదన్న నీతిని ఆమె ఈ సందర్భంలో వెల్లడిస్తున్నది. ధైర్యశాలి: పాతివ్రత్య నిరూపణ కోసం సీతను అగ్నిప్రవేశం చేయమని రాముడు అడిగినప్పుడు ధీరత్వంతో ఆ పనికి సిద్ధమైన ధైర్యశాలి సీత. రాముని మాటలు ఆమె గుండెను గాయపరిచినా సహనంతో భరించింది. తానే తప్పు చేయలేదన్న ఆమె ఆత్మవిశ్వాసం చివరికి నిందారోపణ చేసిన వారిని సైతం తలదించుకునేలా చేసింది. అభిమానవతి: సీతకు ఆత్మాభిమానం ఎక్కువ. చిత్రకూటానికి సీతారాములు వచ్చారని తెలిసి, ఆమె తండ్రి జనకుడు వారిని కలిసి వనవాసం పూర్తయ్యేదాకా మిథిలానగరానికి వచ్చి తనతో పాటు ఉండమని కోరినప్పుడు, ఆ మాటలను సున్నితంగా తిరస్కరించిన ఆత్మాభిమాని సీత. మెట్టినింటికొచ్చాక ఎన్ని విషమ పరిస్థితులెదురైనప్పటికీ తమే పరిష్కరించుకోవాలి గానీ, పుట్టింటి వారిని ఇబ్బంది పెట్టకూడదన్న అభిమానవతి సీత. జంతు ప్రేమికురాలు: ప్రకృతి మీద, పశుపక్ష్యాదుల మీద ఎనలేని ప్రేమ కలిగిన స్త్రీమూర్తి సీత. అదే ప్రేమతో అందమైన జింకను తన కోసం తీసుకురమ్మని భర్తను అభ్యర్థిస్తుంది సీత. వివేకవంతురాలు: రావణాసురుడు తనను అపహరించి తీసుకెళ్లిపోతున్నప్పుడు, రాముడికి తన ఆనవాళ్లు చిక్కడం కోసం బంగారునగలను నేల మీద జారవిడిచిన వివేకవంతురాలు సీత. ప్రేమమూర్తి: సీతకు రామునిపై ఎంతటి ప్రేమానురాగాలంటే..ఆ ప్రేమలో తనను తానే మైమరిచిపోయేది. రావణుడి చెరలో బందీగా ఉండి కూడా నిత్యం శ్రీరామనామస్మరణ చేస్తూ అనుక్షణం పతి క్షేమాన్ని కోరేది. చైతన్యశీలి: సీత ఎంత చైతన్యశీలి అంటే అపాయంలో కూడా భయంతో ఆమె శత్రువులకు లొంగలేదు. రావణుడు సీతను బెదిరించి, తన వశం కావాలని ఆదేశించినప్పుడు, ఒక గడ్డిపరకను అడ్డంగా పెట్టుకొని నువ్వు నాకు దీనితో సమానం అని చెప్పకనే చెప్పి అతని ధర్మహీనతను ప్రశ్నించిన ప్రజావంతురాలామె. క్షమాగుణం: రాక్షస సంహారం తర్వాత సీతను అవోకవనం నుంచి విడిపించి తీసుకువెళ్తున్న సమయంలో, తను బందీగా ఉన్నప్పుడు ఆ వనంలో తనను మాటలతో హింసించిన రాక్షసులకు ఏ కీడు తలపెట్టవద్దని, వారు స్వామిభక్తితో తమ బాధ్యతను మాత్రమే నిర్వర్తించారని హనుమంతునితో చెప్పిన క్షమాగుణం సీత సొంతం. ఆదర్శమూర్తి: అడవిలో ఆశ్రమవాసిగా కాలం గడుపుతూ కూడా తన కుమారులను ప్రయోజకుల్ని చేయాలని ఎల్లవేళలా తపిస్తూ, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడం ఆమె ఉత్తమ పెంపకానికి నిదర్శనం.

సంకీర్తన

# గిరిజన ప్రాంత పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేసిన కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్



భీమునిపట్నం: విశాఖపట్నం జిల్లా అరకు వాలీ మండలం మారుమూల ఏజెన్సీ ప్రాంతం సిరగాం గ్రామం మరియు లంతంపాడు, దిబ్బవలస, సందివలస, గ్రామ గిరిజన ప్రాంత పేద ప్రజలకు సుమారుగా నాలుగు వందల మంది స్త్రీ, పురుషులుకు చీరలు, మరియు మగవారికి దుస్తులు మరియు అన్నదాన కార్యక్ర మాన్ని, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సహాయ సహకారాలతో నిర్వహించారు. ఇందులో ఫౌండేషన్ చైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్టీ కలిగొట్ల శ్రీ రామ చంద్రమూర్తి, ట్రస్ట్ సభ్యులు కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, వెంకట రావు, ఉపాధ్యాయ రాష్ట్ర నాయకులు చిట్టి బాబు, వి.రాం బాబు, పైడిరాజు, మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడు కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత



ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేస్తున్న ఫ్యాక్టరీ ఎండి సన్యాసినాయుడు, ఏవో రమణ మూర్తి, యూనియన్ నాయకులు రామునాయుడు, సూరిబాబు

చోడవరం : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ లో ఎంఆర్ గా పనిచేస్తూ ఆన్ డ్యూటీ లో ప్రమాదవశాత్తు మృతి చెందిన పోతల లక్ష్మణ కుటుంబానికి 7 లక్షలు ఎక్స్రేషియా ను సోమవారం అందజేశారు. షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి . సన్యాసినాయుడు, ఏవో పప్పల రమణ మూర్తి, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ (గుర్తింపు) యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయి సూరిబాబు, శరగడం రామునాయుడు చేతుల మీదగా వీటిని అందజేశారు. అలాగే ఫ్యాక్టరీలో ఇటీవల పదవీ విరమణ పొందిన కాళ్ల శంకర్రావు, దాడి రామునాయుడు, ముచ్చు పల్లి సూరి అప్పారావు, గుమ్మాల కళ్యాణం కార్మికులకు గ్రాడ్యుయేట్ చెట్లను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రామునాయుడు మాట్లాడుతూ ఫ్యాక్టరీలో పని చేస్తున్న ప్రతి కార్మికుడికి యూని యన్ అండగా ఉంటుందన్నారు.

డ్యూటీ లో ఉంటూ ప్రమాద వశాత్తు మరణించిన పోతల లక్ష్మణ కుటుంబానికి ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ఒప్పించి ఏడు లక్షల రూపాయలు మంజూరు చేయడం ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, వేగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్లు నిర్మాణం పూర్తి చేయకపోవడం అభ్యంతరం వ్యక్తం చేసిన వైటీఆర్ రెసిడింగ్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు



విశాఖపట్నం : రాజుల తాళ్ళవలస సర్వే నెంబర్ 74/2013, 1.06 ఎకరాల స్థలంలో 144 ప్లాట్లు నిర్మాణం మొదలుపెట్టి పూర్తి చేయకపోవడంపై వైటిఆర్ రెసిడింగ్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

కేవలం 90 ప్లాట్లు రిజిస్టర్ డీడ్ చేసి అమ్మి, ఇప్పటివరకు పూర్తి చేయలేదని వారు ఓ ప్రకటనలో తెలిపారు. 17ప్లాట్లు వుడా మాడ్ గేజ్ ప్లాట్లు కూడా అమ్మివేసినట్లు పేర్కొన్నారు.

ఈ మేరకు....

విఎంఆర్‌డిఎ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేశారు.

# విద్యార్థులతో కళకళలాడిన ప్రాథమిక పాఠశాలలు



దేవరాపల్లి : కరోనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొని దాదాపు ఏడాది కాలం తర్వాత ప్రాథమిక పాఠశాలలో తెరుచుకున్నాయి. దీంతో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుకున్న ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థిని, విద్యార్థులు చేరుకోవడంతో ప్రభుత్వ బడులు కళకళలాడాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ లో గల ఆదర్శ పాఠశాల కు విద్యార్థిని విద్యార్థులు హాజరు కావడంతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. ఒక ప్రక్క నాడు - నేడు కార్యక్రమం లో భాగంగా పనులు చివరి దశకు చేరుకున్నాయి. ప్రభుత్వం ఫిబ్రవరి నుంచి పాఠశాలలు తెరవడానికి ఆదేశాలు జారీ చేయడంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సౌలభ్యంగా ఉండేలా చర్యలు చేపట్టారు.

# సిబ్బందికి ఎన్నికల సామాగ్రి అందజేత



సామగ్రి అందజేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని ఈవోపిఆర్‌డి సీతామాలక్ష్మి అందజేశారు. మండలంలో రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకు జరిగే నామినేషన్‌లో సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో మూర్తి, శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

**I, SHAIK MOHAMMED SANAULLAH (Old name) S/o.late Mohammed Yousuf, Residing at D.No30-13-16 Flat No.301, ANR Residency, Madhava Street, Dabagardens, Visakhapatnam-530020 Changing my name from SHAIK MOHAMMED SANAULLAH (Old name) to MOHAMMED SANAVULLAH (NEW NAME), hence forth I am being called as MOHAMMED SANAVULLAH (NEW NAME) for all purposes.**


# భీమిలి సిహెచ్ సి పోలియో డ్రాప్స్ వేస్తున్న జోనల్ కమిషనర్ గోవిందరావు



భీమునిపట్నం : పుట్టిన పిల్లల నుంచి 5ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలనీ భీమిలి జోనల్ కమీషనర్ సి.హెచ్ గోవిందరావు అన్నారు. స్థానిక సిహెచ్ సి లో పోలియో కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ 5ఏళ్ల లోపు పిల్లలకు తమ విధిగా తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలనీ అన్నారు. సిహెచ్‌సి సూపరింటెండెంట్ దిద్దే సిద్ధార్థ కుమార్ మాట్లాడుతూ పిల్లలు పోలియోకి గురికాకుండా ఉండాలంటే ఈ పోలియో చుక్కలు తప్పనిసరిగా వారి తల్లిదండ్రులు బాధ్యత తీసుకుని వేయించాలనీ కోరారు. అలాగే తాళ్ల వలస పిహెచ్‌సి లో జిల్లా ప్రోగ్రాం అధికారి ఉమాపతి పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆమె ముఖ్య మంత్రి ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు.


**IN THE HONOURABLECOURT OF THE JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**

**O.S.68/2015**

Between: Smt. Vanamadi Janaki ...Plaintiff

And

Sri Terukoti Krishna Rao & Another ...Defendants

**NOTICE TO DEFENDANT No.1**

**Sri Terukoti Krishna Rao,**
S/o. Late T. Panduranga Rao, Hindu,
aged about 41 years,
R/at D. No. 6-8-9, Pandranki Veedhi,
Srikakulam District

పై నెంబరు దావాను వాదిగారు మీపైని పంపకం చేయమని (Partition) పై వాజ్యం దాఖలు చేయగా, సదరు దావాలో మీకు నోటిసు నిమిత్తం **తే.22-02-2021 దికి** వాయిదా అయి వున్నది. ఆ దినమున మీరు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం॥ 10.30ని లకు** హాజరై మీ ఆక్షేపణలను మనవి చేసుకొనవలెను. పైన చెప్పబడిన దినమునందు మీరు హాజరు కాకుండా తప్పిన యెడల మీ పరోక్షమందు పై వాజ్యమును విమర్శన చేసి తీర్మానించడమగునని తెలియజేయడమైనది.

**P.S.N. RAJU,**
Advocate
Waltair Uplands,
Near Sampath Vinayaka Temple
Visakhapatnam.
**Cell : 98480 20777**

**IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**O.S.752/2020**

**Between :**
Pagadala Koteswara Rao ...Plaintiff
**And**
Jakkula Ramesh ...Defendant

**NOTICE**

To,
**The Defendant :**
**Jakkula Ramesh, S/o.Subramanyam, Hindu, aged about 45 Years, working as Doctor, Residing at D.No.55-43-78,Doctors Colony, Seethammadhara North Extension, Visakhapatnam.**

The Plaintiff states that you have shown as defendant in the proceedings basing on the execution of pronote by you on 21-10-2018, for recovery of money due and accrued interest thereon, and the Honourable Court issued summons, but deliberately you are avoiding the said summons wantonly, hence the Honourable Court ordered theis publication for your appearance. Hence you are ordered to attend before the Honourable Court on **23-02-2021 at 10.30A.M.,** personally or with your advocate, failing which, this case will decided in your absence and will be made exparte.

**J.S.Siva Prasad**
Advocate,
D.No:10-11-37/9,
Flat No.TF-1,
Kandipilli Plaza,
Ramnagar,
Visakhapatnam.
**Cell : 9848240447**

**మహారాజశ్రీ భీమునిపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**EP 9/2018 OS 54/2004**

**బిట్వీన్ :**
**కరణం కోదండ రాములు ... డిగ్రీ హొల్డర్**
**అండ్ :**
**తిరునామల మురళీక్రిష్ణ ... జడ్జిమెంట్ డెటార్**

To
**జడ్జిమెంట్ డెటార్ :**
**తిరునామల మురళీక్రిష్ణ**
**S/o.రామచంద్రమూర్తి,**
**హౌస్ నెం. 331, శాంతినగర్,**
**లక్ష్మి నారాయణ గుడి దగ్గర,**
**కైలాసపురం, విశాఖపట్నం.**

**నోటీసు**

పై నెంబరు అమలులో మీరు జడ్జిమెంట్ డెటార్ అయియున్నారు. మీకు ఇదివరలో జారీ చేసిన నోటీసులు ఉద్దేశపూర్వకంగా తీసుకొనకపోవుట వలన శ్రీకోర్టువారు ఈ ప్రకటన మూలముగా సి.పి.సి. ఆర్డరు 21 రూలు 64 ప్రకారము అటాచ్ చేయబడిన మీ ఆస్తిని అమ్మబోయే క్రమంలో మీకు ఈ నోటీసు జారీ చేసియున్నారు.

కనుక పైఅమలు పిటిషన్‌లో మీరు శ్రీ కోర్టు వారి ఆదేశాల ప్రకారం **తే.18-02-2021 ది 10-30 గంటలకు** శ్రీకోర్టువారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరయి మీవాదన పెట్టు కొనవలసియున్నది. మీరు హాజరు కాని యెడల మీ పరోక్షంలో తగిన ఆర్డరు జారీ చేయబడునని ఈ నోటీసు మూలముగా తెలియజేయడమైనది.

భీమునిపట్నం,
తే.27-01- 2021

**N. JANARDHANA RAO**
Advocate,
9-75, Souris Nagar
Nerallavalasa Colony
Bheemunipatnam-531163
Cell No : 8332989953

**IN THE HONOURABLE COURT OF THE FAMILY JUDGE, AT VISAKHAPATNAM**

**F.C.O.P No. 1776/2019**

**Between**
**Chetikam (Arikirevula) Venkata Sai Charitha ...Petitioner**
**And:**
**Chetikam Balu Venkatesh ...Respondent**
**To,**
**Chetikam Balu Venkatesh, S/o.Ch.Poorna Chandra Rao, Hindu, aged 28 years, resident of 44-24-4/1, Railway New Colony, Municipal Elementary School, Visakhapatnam. Aadhar No. 9614 8247 3413, Mob. No. 88856 62487.**

**NOTICE**

Take notice that the above named Petitioner has filed the above O.P against you to grant the Decree of Divorce by dissolving the marriage between the petitioner and you. The Honourable Court ordered service of summons by way of paper publication. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above O.P on **22-2-2021 at 10.30 A.M.,** if failed to appear on that day, the O.P will be heard and determined in your absence.

( By Court order)

**K.S.S.NARAYANA**
**Advocate**
**Visakhapatnam.**

**COURT NOTICE TO JUDGMENT DEBTOR RESPONDENT**

**IN THE HONOURABLE COURT OF THE TWELTH ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**

**E.A.NO: OF 2020 IN E.P.NO: 190 OF 2020 IN O.S. NO. 570 OF 2012**

Between:
Cheepulla Tata Rao ...PLAINTIFF-PETITIONER-DECREE HOLDER
And: Potha Pragada Vikram Dev
...DEFENDANT-RESPONDENT-JUDGMENT DEBTOR
To
DEFENDANT JUDGEMENT DEBTOR RESPONDENT
**Potha Pragada Vikram Dev, son of Sundar Eswar, Hindu, aged about 40 years, residing at Flat No.10, 4th Floor, Plot No.24/A, Bearing Door No. 7-17-16/5, Sri Devi Vinayagar Villa Apartment, Kirlampudi Layout, Visakhapatnam-17.**

Please take notice that the above E.P. NO: 190 OF 2020 IN O.S. NO: 570 OF 2012 to issue **NOTICE TO YOU** stands posted to **26th FEBRUARY 2021 Friday at 10.30 A.M.** for notice to you as ordered by the above matter by the Honourable court on 22.01.2021 in this Vijaya Bhanu Daily this notice is being published for your appearance and answer the application either in person or through duly instructed Advocate; if you fail to attend the matter will be decided according to law by the Honourable Court without any further notice to you.

Visakhapatnam
Date:23.01.2021

**LANKA JAGANNADHAM**
Advocate for Petitioners
Visakhapatnam.
Phone: 2553667 / 2551318

**IN THE HON'BLE COURT OF THE V ADDL.JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**O.S. 1671/2019**

**Between :**
**Canara Bank, Dwaraka Nagar Branch, Visakhapatnam, Rep. by its Authorized Signatory Nandi Jyothi Swaroop ...Plaintiff-Bank**
**And**
**Sri Datta Sai Dharani Fashion Links, Rep. by its Proprietor M.Kameswara Rao & another …Defendants**

**SUMMONS**

To, **Defendants :**

**D-1** : Sri Datta Sai Dharani Fashion Links, Rep. by its Proprietor M. Kameswara Rao, GVMC Shopping Complex, Ramatalkies Road, Visakhapatnam-16

**D-2** : Sri M. Kameswara Rao, S/o. Venkata Raju, R/at Flat No.304, RRG Apartment, Visakhapatnam.

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to**16-02-2021** for your appearance. Therefore, you are her by required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-02-2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

**P. NAGINI,**
Advocate
Visakhapatnam.
**Cell :9848521975**

**In the Hon'ble Court of the Addl. Family Judge at Visakhapatnam**

**HMOP 1945/2018**

**Between :-**
**Ch.Venkateswara Sathya Simhachala Seetharama Govinda ...Petitioner**
**And:**
**Munagavalasa Vidya Bharathi @ D.Usharani ...Respondent**

**NOTICE**

**Respondent**
**Munagavalasa Vidya Bharathi @ Dasamantharao Usharani**
**D/o.M.Ramarao Patnaik @ D.Venkata Rao**
**D.No.30-11-22, Dabagardens, Visakhapatnam.**

పై నెంబరు కేసును విడాకులు నిమిత్తం దాఖలు చేయగా సదరు కేసు నందు మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిననూ మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే 08-02-2021దీకి** వాయిదా అయి ఉన్నది. కావున **తే08-02-2021దీన ఉ.10.30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని, వఖీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మాణించడమగును.

**(By Court Order)**

Visakhapatnam
Dt : 20-1-21

**Sri. K.Krishna Mohan**
**K.Sagar**
**Advocates**
**Visakhapatnam.**
**Cell No: 9985539333**

**IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**

**MOP 1146/2016**

**Between :**
**A.Malleswara Rao ...Petitioner**
**And :**
**V.Raju & others ...Respondents**

**NOTICE**

**To,**
**R1: V.Raju, S/o.Nooka Raju, Hindu, 40 years, R/o.D.No.14-222, Lakshminagar, Gopalapatnam, Visakhapatnam.**

Please take notice that the above named petitioner has instituted the above case against you compensation and the same stands posted to **10-02-2021** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**CH.Anand Kumar**
**Advocate**
**Visakhapatnam.**
**Cell No: 9393293935**

# మా ప్రాంతంలో వైన్‌షాప్ వద్దు అంటూ ఆందోళన



గోపాలపట్నం : మా ప్రాంతంలో వైన్ షాప్ వద్దంటూ 89 వ వార్డు పరిధి భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు ఆందోళన చేపట్టారు కొత్తపాలెం అండర్ పాతవే వద్ద ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాన్ని తరలిస్తూ భగత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేయటాన్ని కాలనీవాసులు అడ్డుకున్నారు ఈ ప్రాంతంలో ఉన్న మహిళలు విద్యార్థులు నగరంలోకి కాలేజీలకు పోవాలంటే మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్న ప్రాంతంలోనే ఆటోలను ఆశ్రయిస్తారని ఇటువంటి ప్రాంతంలో దుకాణం ఏర్పాటు చేయడం భావ్యం కాదు అంటూ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే గణబాబు కి తెలియజేయగా ఎమ్మెల్యే ఆప్రాంతానికి చేరుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి మద్యం దుకాణం ని వేరే ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయాలని ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వలన ఇక్కడి కాలనీవాసులు చాలా రకాలుగా ఇబ్బందులు పడే అవకాశం ఉందని అందువలన ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగని ప్రాంతంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని అధికారులకు సూచించారు దీంతో సంబంధిత అధికారులు భగత్ సింగ్ నగర్ కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో 89 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి దాడి వెంకట రమేష్ పాల్గొని ఎమ్మెల్యే సహకారంతో మీ సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.



# పోలియో రహిత సమాజమే ముఖ్య ఉద్దేశ్యం

కొయ్యూరు : పోలియో రహిత సమాజం కోసం సున్న నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి సురేష్ అన్నారు. పలకజీడి, యు.చీడిపాలెం గ్రామాల్లో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క తల్లిదండ్రులు తప్పనిసరిగా తప్పనిసరిగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ సురేష్

# వైసీపీలో జోరుగా చేరికలు



దేవరాపల్లి : మండలంలోని బోయల కింతాడ గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు వైఎస్ఆర్ సిపి లో చేరారు. మనలోని వైఎస్ఆర్ సిపి యువజన విభాగం అధ్యక్షులు బూరే బాబురావు ఆధ్వర్యంలో సోమవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు పార్టీలో చేరిన వీరికి ప్రభుత్వ విప్ మాడుగుల శాసనసభ్యుడు బూడి ముత్యాలనాయుడు తన స్వగ్రామం తారువ క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీలో చేరిన వారిలో కోన చిట్టినాయుడు, కోన సన్యాసి నాయుడు, బొబ్బిలి కొండబాబు, పినబోయిన గంగు నాయుడు, కోన మహాలక్ష్మి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి బలోపేతానికి ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు ఆన్నం రాము,సాంబమూర్తి, రాము నాయుడు, విడుదల సత్యారావు,వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వయంభూ విఘ్నేశ్వర ఆలయంలో

# భక్తి, శ్రద్ధలతో లక్ష్మీ గణపతి హెూమం

చోడవరం: - చోడవరం పట్టణంలో మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న స్వయంభు విగ్నేశ్వర ఆలయంలో పుష్య బహుళ చవితి, సంకటహర చతుర్థి పురస్క రించుకొని లక్ష్మి గణపతి హెూమ కార్యక్రమాన్ని సోమవారం భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో హెూమ పూజ నిర్వహించి స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారికి విశేష పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ధవళ ప్రసాద్, ఇతర అర్చక బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



స్వయంభూ విఘ్నేశ్వరుడు ఆలయంలో లక్ష్మీ గణపతి హెూమం నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు.

# మండలంలోని 258 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు



దేవరాపల్లి : మండలంలోని 27 గ్రామ పంచాయతీలోని సర్పంచ్ అవార్డులకు ఈ నెల 9న జరగనున్న ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని మండల పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు. 27 పంచాయతీలకు 258 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశామన్నారు. అందుకు అవసరమైన పోలింగ్ సామాగ్రిని సమకూర్చుతున్నారు. ఇప్పటికే బ్యాలెట్ బాక్సులను శుభ్రపరిచి సిద్ధంగా ఉంచామన్నారు. ఈ ఎన్నికల్లో 46 వేల 967 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అందులో పురుషులు 23వేల 96 మంది కాగా మహిళలు 23వేల 869 ఉన్నారు. ఈనెల 4న మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులను ప్రకటిస్తామన్నారు సర్పంచ్ అభ్యర్థికి పింకు కలర్ బ్యాలెట్, వార్డ్ మెంబర్ కు వైట్ కలర్ బ్యాలెట్ ఉపయోగించనున్నారు.

# రామమందిర నిర్మాణానికి విరళాలు సేకరణ



అచ్యుతాపురం : అయోధ్య రామమందిర నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆర్ఎస్ఎస్ కొణతాల జనార్ధన్ అన్నారు . సోమవారం మండలంలో అచ్యుతాపురం , భోగాపురం, రామన్నపాలెం గ్రామాలలో రామ సేవకులు సేకరించిన నిధిని సమరత సేవా ఫౌండేషన్ మండల ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు ఆధ్వర్యంలో జనార్ధన్ సేకరించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ద్వారపురెడ్డి బాబ్జి, కూండ్రపు వెంకటరమణ, రెడ్డి అప్పలనాయుడు, కూండ్రపు వెంకట్ స్వయం సేవకులు మేరుగు రాజారావు, ఎరిపల్లి బాపునాయుడు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆరాచకాలే ప్రచార అస్త్రాలు

## మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

గొలుగొండ : ప్రభుత్వ ఆరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. పంచాయతీ ఎన్నికలు సందర్భంగా సోమవారం గొలుగొండలో గొలుగొండ మండలం టీడీపీ సర్పంచి అభ్యర్థులు, ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పనులపై ప్రజలకు చైతన్యవంతుల్ని చేసి వాళ్ళందరూ కూడా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసే విధంగా చూడాలన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ మాజీ మంత్రి అయ్యన్న బలపర్చిన అభ్యర్థులకు ఓట్లు వేయించుకునే విధంగా చూసుకుని గొలుగొండ మండలం నుండి అత్యధికంగా సర్పంచి స్థానాలు గెలుచుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ, చిటికెల సాంబమూర్తి, భీమిరెడ్డి సత్యనారాయణ, కొల్లు రాంబాబు, పలు గ్రామ పంచాయతీ నుంచి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

## ఛలో వారియర్- ఛలో విజయవాడ

# ఫిబ్రవరి 3న కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



పాడేరు : కోవిడ్ వారియర్స్ హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు లిఅమర్‌లి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కోవిడ్ వారియర్స్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గత నెల నుండి అనేక పద్ధతుల్లో పోరాటాలు నిర్వహించటం జరిగింది. కోవిడ్ వారియర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి అని అధికారుల నుండి ప్రజాప్రతినిధుల వరకు అందరిని కలిసి వినతి పత్రాలు అంద చేయటం జరిగింది.కానీ ఏ ఒక్కరు స్పందిచటం లేదు ఇప్పటికి ఒక్క నెల జీతం కూడా చెల్లించకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య ధోరణని చూపిస్తున్నారు.జీతాలు కోసమని అడగడానికి వెళితే అధికారులు దుర్భాషలాడి వెన్నక్కి పంపిస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వం మేమో వీరిని విధులలో నుండి తలగించాలని ఎటువంటి ఉత్తర్వులు జారిచేయలేదు అని చెప్పుతున్నది. అధికారులేమో టెర్మినట్ పత్రాలు ఇస్తున్నారు.సర్వీస్ సర్టిఫికెట్లు లు విషయంలో కూడా నోడల్ ఆఫీసర్ సంతకలు లేకుండా ఇస్తున్నారు. అన్ని జిల్లాలో కూడా అనేక సమస్యలు కోవిడ్ వారియర్స్ ఎదురుకుంటున్నారు. ప్రధాన డిమాండ్ గా కోవిడ్ వారియర్స్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉద్యోగ భద్రత కల్పించాలని చెప్తున్నాం. రాష్ట్రం అనేక జిల్లాల్లో జీతాలు చెల్లించకుండా అనేక కారణాలు చెపుతూ వీరిపట్ల నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నారు.కనుక వీరికి జీతాలు చెల్లించాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కై హలో వారియర్-చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చామని అన్నారు.ఈ కార్యక్రమంలో 13 జిల్లాలు కోవిడ్ వారియర్స్ పాల్గొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రతి కోవిడ్ వారియర్ ను ఫ్లిత్తి చేస్తున్నామనిన్నారు.

# ఇంటింటికీ జగనన్న రేషన్ సరుకులు పంపిణీ

భీమునిపట్నం: జి.వి. ఎం. సి. భీమిలి జోన్ 3 వ వార్డు ఎగువపేట లో ఇంటింటికీ జగనన్న రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని వై.సి.పి. నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వై సి పి పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లి పిల్లి నరసింగ రావు ,బి.సి.సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు, వాసుపల్లి ఎల్లాజీరావు, అల్లి పిల్లి అరెమ్మ,.లీగల్ మెట్లార్జీ ఇన్స్పెక్టర్ ఉమా సుందరి ,సచివాలయం ఎడ్మిన్ బి.పి. నాయుడు, వి.ఆర్.ఓ.రత్న, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితీ పోరులో 142 సర్పంచ్ అభ్యర్థులు

## - వార్డు మెంబర్ లకు 882మంది పోటీ



దేవరాపల్లి : మండలంలోని 27 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 142 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. తొలి దశ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జనవరి 29 నుంచి 31వరకు ఎన్నికల నామినేషన్ల పర్వం జరిగింది. సోమవారం 7 నామినేషన్ల కేంద్రాల్లో దాఖలైన సర్పంచ్ వార్డు మెంబర్లు నామినేషన్ల పరిశీలన చేయగా దేవరాపల్లి, బి.కింతాడ లో రెండు సర్పంచ్ అభ్యర్థులు నమ్మి సొల్లు తిరస్కరించబడ్డాయి మిగిలిన 142 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అదేవిధంగా మండలంలోని 258 వార్డు మెంబర్ గాను 891 మంది నామినేషన్ దాఖలు చేయగా అందులో 9 నామినేషన్లు తిరస్కరించినట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు. 882 వార్డు మెంబర్లు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారు. దేవరాపల్లి మేజర్ పంచాయతీ లో 5వ వార్డుకు నామినేషన్లు వేసిన ముగ్గురిలో ఇద్దరు నామినేషన్లు తిరస్కరించ బడ్డాయి దీంతో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు నామినేషన్ సింగిల్ గా అధికారులు గుర్తించడంతో 5 వ వార్డు ఎన్నిక ఏకగ్రీవం అయింది అయితే ఈ విషయం అధికారులకు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

### నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్

# సగటు భారతీయుడిని అందాలన్ని ఎక్కించే విధంగానే వున్నది

### బీజేపీ విశాఖపట్నం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి

విశాఖపట్నం : కోవిడ్ కారణంగా కుదేలైన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు దోహదం చేసేవిధంగా ఆరోగ్యరంగానికి ఏకంగా 137 శాతం అదనపు కేటాయింపులతో కూడుకున్న 2021-2022 నెవర్ బిఫోర్ బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం అత్యద్భుతంగా రూపొందించారని బీజేపీ విశాఖపట్నం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అన్నారు. 5.54 లక్షల కోట్లు మూలధన వ్యయంతో రూపొందిన బడ్జెట్ లో ఆరోగ్య రంగానికి రూ.2.34 లక్షల కోట్లు, టీకా కోసం రూ.35 వేల కోట్లు కేటాయిం చారని తెలిపారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లోటు 9.5 శాతంగా ఉండబోతుందని, 2021-22లో ద్రవ్యలోటు లక్ష్యం 6.8 శాతంగాను, 2025-26 నాటికి ద్రవ్య లోటును 5 శాతానికి తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకొని దానికి ధీటుగా బడ్జెట్ రూపొందించడం అభినందనీయమన్నారు.

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ కింద 1,500 స్కూళ్ల అభివృద్ధి, ఓబీసీ ల కోసం దేశ వ్యాప్తంగా 750 మెడల్ పాఠశాలలు, నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ఎన్‌జీవోలతో కలిసి 100 సైనిక పాఠశాలలు, గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్సియల్ మోడల్ స్కూల్స్, 750 ఏకలవ్య పాఠశాలల ఏర్పాటు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం భావిభారత పౌరుల అభివృద్ధికి మూల స్తంభమైన విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతకు గీటురాయిగా పేర్కొనవచ్చని అన్నారు. ఆదాయపు పన్ను శ్లాబుల్లో ఎటువంటి మార్పులు చేయనప్పటికీ 75 ఏళ్లు దాటిన పౌరులకు, పెన్షన్‌తో జీవించే వ్యక్తులకు ఐటీ రిట్నర్స్ నుంచి మినహాయింపు ఇవ్వడం హర్షణీయమని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మరో ఏడాది పెంపుతో పాటుగా అందుబాటు ధరల గృహ రుణాలు రాయితీ పథకం ఏడాది పాటు పెంచడం సామాన్యుడి సొంత ఇంటి కలకు ఊతమిచ్చినట్లయ్యిందని తెలిపారు. ఛత్తీస్ గఢ్ - ఒడిశా - ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం మధ్య 464 కిలోమీటర్ల దూరం ఎక్స్‌ప్రెస్ వే ను 2021 - 22 ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించనున్నారు. బడ్జెట్‌లో పీఎం ఆత్మ నిర్భర్ ఆరోగ్య పథకం కింద రూ.64,180 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు, సంపూర్ణ ఆరోగ్య విధానంలో భాగంగా 9 బీఎస్ఎల్-3 స్థాయి ప్రయోగ శాలలు,15 అత్యవసర ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు, విద్యుత్ రంగానికి రూ.3.05 కోట్ల కేటాయింపులు, సోలార్ విద్యుత్‌కు రూ.1,000 కోట్లు, పునరుత్పాదక ఇంధనానికి రూ.1,500 కోట్లు కేటాయింపులు, పబ్లిక్ ప్రయివేట్ భాగస్వామ్యంతో రూ.2,000 కోట్లతో కొత్తగా ఏడు పోర్టుల నిర్మాణం, పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, రక్షిత మంచినీటి పథకం కోసం అర్బన్ జలజీవన్ మిషన్‌కు రూ.87 వేల కోట్లు కేటాయింపు భారతదేశ దశ దిశను పురోగతి దిశగా పయనింపజేస్తుందని రవీంద్ర తెలిపారు.

వ్యవసాయ రుణాల లక్ష్యాన్ని రూ.16.50 లక్షల కోట్లకు పెంచుతూ చేసిన ప్రతిపాదన రైతుల సంక్షేమం కోసం మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు నిదర్శనమని అన్నారు. ఏ విధంగా చూసినా నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సగటు భారతీయు డిని అందాలన్ని ఎక్కించే విధంగానే వున్నదని కొనియాడారు.

## విశాఖ విమానాశ్రయంలో నిమ్మగడ్డకు ఘనస్వాగతం ..



విశాఖపట్నం : ఉత్తరాంధ్ర తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా విశాఖ చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సోమవారం విజయవాడ నుండి ఇండిగో (6E- 7293) విమానంలో విశాఖ చేరుకున్నారు.ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా విశాఖ విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన శ్రీకాకుళం బయల్దేరారు . విశాఖ విమానాశ్రయంలోపలువురు అధికారులు ఘన స్వాగతం పలికారు.

## పోలింగ్‌బూత్‌లను పరిశీలించిన అధికారులు



పరవాడ : స్థానిక ఎన్నికల నేపధ్యములో పరవాడ మండలములో గల వాడ చీపురుపల్లి, తిక్కవాని పాలెం, ముత్యాలమ్మ పాలెం, నాయుడుపాలెం, రావాడ తథితర గ్రామాల్లో గల పోలింగ్ బూత్ లును సోమ వారము స్థానిక సర్కిల్ ఇన్స్ పైక్టర్ ఉమా మహేశ్వర రావు, పంచా యితీ విస్తరణా అదికారణి పద్మజ, కార్య దర్శిలు రమేష్, మురళి తదితరులు పరిశీలించారు.

## జబర్దస్త్ వినోదినితో 'వలస' ఫేమ్ యువ హీరో తులసీరామ్ స్టెప్పులు... అభిమానులు కేరింతలు



గాజువాక: అతిపెద్ద ఫుల్ నైట్ జాతరగా ప్రసిద్ధిగాంచిన అనకాపల్లి శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జాతరకు విశాఖజిల్లా తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి కూడా లక్షల్లో ఈ జాతర చూడ్డానికి విచ్చేస్తుం టారు. అత్యంత వైభవంగా జరిగిన జాతర కి ఎంతో మంది ప్రముఖులు రాజకీయ నాయకులు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ జాతరలో ప్రత్యేక ఆకర్షణ గా జబర్దస్త్ టీం తో పాటు "వలస" ఫేమ్ యువ హీరో తులసీరామ్ జబర్దస్త్ వినోద్ నీతో కలిసి చిందులు వేయడంతో ఒక్కసారిగా యువతకు మంచి ఉత్సాహాన్ని నింపింది. ఆద్యాం తం జరిగిన ఈ వినోదం తిలకించిన వీక్షుకులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మల్ల సురేంద్ర కి సినీ ప్రముఖులు సినీ దర్శకులు సంతోష్ కి, వలస ఫేమ్ హీరో తులసి రామ్ కి ప్రసన్న కుమార్ కి చిరు సత్కారం చేసి అభినందించారు.

## భారీ విరాళం ప్రకటించిన కోరాడ నాగభూషణరావు



భీమునిపట్నం: ఆనందపురం మండలంలోని వేములవలస పంచాయితీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకుడు కోరాడ నాగభూషణరావు అయోధ్య రామమందిరం నిర్మాణానికి తనవంతుగా భారీ విరాళం ప్రకటించారు. నిధి సమర్పణ అభయాన్ లో భాగంగా లక్షా వెయ్యి నూట పదహారు రూపాయలు చెక్కును సంఘ సేవకులకు నాగభూషణరావు అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ గోపి, తమ్మిన నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో తెలుగుదేశం ఎప్పుడు ముందుంటుంది

### విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇంఛార్జి విజయ్‌బాబు

విశాఖపట్నం : అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజాసేవలో తెలుగుదేశం ఎప్పుడు ముందుం టుందని విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జి విజయ్ బాబు అన్నారు.ఆదివారం జీవీఎంసీ 44వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కొయిలాడ వెంకటేష్ ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం విజయబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ఎప్పుడు ప్రజాపక్షమే అన్నారు.శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు ఆదేశాలమేరకు వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసిన వెంకటేష్ ను విజయబాబు అభినందించారు. కొయిలాడ వెంకటేష్ మాట్లాడుతూ వార్డ్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా వైద్యశిబిరంలో స్థానిక ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని వైద్యుల సలహాలు, అవసరమైనవారు పరీక్షలు చేయించుకుని కొయిలాడకు ధన్యవాదాలు తెలిపారు. వైద్యశిబిరాన్ని హాజరై పరీక్షలు చేయించుకున్న వారికీ అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో... తెలుగుదేశం నాయకులు గొర్లె అప్పారావు,ఇమంది రమణ, ఈతలపాక సుజాత, బొడ్డేటి మోహన్, కన్నం వెంకటరావు, అక్కిరెడ్డి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షునిగా ప్రసాద్



పరవాడ : భారతీయ జనతా పార్టి(అనకాపల్లి పార్లమెంటరీ జిల్లా) ఉపాధ్యక్షునిగా పరవాడ మండలం జాజులవాని పాలెం గ్రామము నకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు విద్యాధికుడు అయిన పట్టాభి ప్రసాద్ నీ నియమిస్తూ జిల్లా అధ్యక్షులు గండి సత్యనారాయణ రావు నియామక పత్రంఅందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పట్టాభి ప్రసాద్ గారు పార్టీని జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## 42వవార్డు టీడీపీ ఆధ్వర్యంలో పల్స్ పోలియో

విశాఖపట్నం : ఉత్తర నియోజకవర్గం పరిధి 42 వార్డు టిడిపి నాయకులు అక్కిరెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో రైల్వే న్యూ కాలనీ రామాలయం వీధి నందు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నార్త్ ఇంచార్జి విజయ్ బాబు ముఖ్య అతిథిగా ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఉత్తర నియోజకవర్గం పరిధిలో ఉన్న వార్డులు ఎన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళామణులు ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డేటి మోహన్, ఈతలపాక సుజాత, గొర్లే అప్పారావు, ఎన్టీఆర్ సేవా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ కుటుంబంతో మొదటి పుట్టినరోజు వేడుకలలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

విశాఖపట్నం : పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు ఆషాకిరణం, ఆశా జ్యోతి, ఎవరికి ఏ అవసరం ఉన్నా నేనున్నా అని వెంటనే స్పందించినటువంటి ప్రజల మనిషి లివిశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ జన్మదిన శుభ సంద ర్భంగా సోమవారం 29 వార్డులో లివైస్సార్సీపీ స్టేట్ యూత్ సెక్రటరీ మాన్యాల శ్రీనివాస్‌లి ఆధ్వర్యంలో జిల్లా పరిషద్ జంక్షన్ లో శాసనసభ్యులు గౌరవనీయులైన వాసుపల్లి గణేష్ కుమార్‌లి చేతుల మీదుగా ఎమ్మెల్యే నుద్దేశించి భారీ కేక్ కటింగ్ చేసి వెనువెంటనే ఎమ్మెల్యేకి గజమాలతో కార్యక్రమం జరిగినది.

ఈ కార్య క్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు జాన్ వెస్లీ, వార్డ్ ప్రెసిడెంట్, కార్పోరేటర్ అభ్యర్థి, బీసీ డైరెక్టర్లు, వార్డు సీనియర్ నాయకులు, వార్డు బూత్ ప్రెసిడెంట్ లు, వార్డు అనుబంధ సంఘ ప్రెసిడెంట్ లు తదితరులు పాల్గొని దిగ్వి జయంగా జయప్రదం చేశారు.

## శ్రీ గాయత్రి దేవి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేత



విశాఖపట్నం : స్వర్గీయులు శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ 60 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని శ్రీ గాయత్రి దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ఆయన జ్ఞాపకార్థం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మత్స్యకార చైర్మన్ శ్రీ కోలా గురువుగారు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ మాజీ ఉడా చైర్మన్ రవి గారు ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కంటి ముచ్చు తాతారావు గారు 29వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి నారాయణ గారు గురువులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు ముఖ్య అతిథులు చేతులమీదుగా ద్రోణంరాజు శ్రీనివాస్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది.

## వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మదినం సందర్భంగా

## ఆటోడ్రైవర్స్‌కు యూనిఫాం, టీషర్టులు, మాస్కులు పంపిణీ

విశాఖపట్నం : పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు ఆషాకిరణం, ఆశాజ్యోతి, ఎవరికి ఏ అవసరం ఉన్నా నేనున్నా అని వెంటనే స్పందించినటువంటి ప్రజల మనిషి విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్‌లి జన్మదిన శుభ సందర్భంగా సోమవారం 35 వార్డులో వైస్సార్సీపీ మాజీ యూత్ ప్రెసిడెంట్ విళ్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో పండా వీధి, చిన దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం దగ్గర శాసనసభ్యులు గౌరవనీయులైన వాసుపల్లిగణేష్ కుమార్ చేతుల మీదుగా ఎమ్మెల్యే నుద్దేశించి వైస్సార్సీపీ సాంగ్ సీడీ విడుదల, భారీ కేక్ కటింగ్ చేసి వెనువెంటనే ఎమ్మెల్యేకి గజమాలతో, వెండి కిరీటంతోలి సత్కరించి అనంతరం వార్డులో పేద ప్రజలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆటో డ్రైవర్స్ యూనియన్ కు యూనిఫామ్, టీ షర్ట్స్, 300 గడియారాలు, 1000మాస్క్ లు, 1000 స్వీట్ బాక్స్ లు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో స్టేట్ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, వైస్సార్సీపీ వార్డు సీనియర్ నాయకులు, వార్డు బూత్ ప్రెసిడెంట్ లు, వార్డు అనుబంధ సంఘ ప్రెసిడెంట్ లు తదితరులు పాల్గొని దిగ్విజయంగా జయప్రదం చేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించాలి

### - విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : ఎన్నికల నిర్వహణ రాజ్యాంగ బద్ధమైన విధి అని, నియమ, నిబంధనల మేరకు పారదర్శకంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ వి.వినయ్ చంద్ స్పష్టం చేశారు. సోమవారం నాడు స్థానిక విఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరీనా లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై తహసీల్దార్లు, ఎంపిడివో లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల లో ప్రతి విషయంలోనూ ఖచ్చితంగా క్యాలెండర్ ప్రకారం పనిచేయాలని, ఏ మాత్రం అలసత్వం వహించినా తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని తెలియ జేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎప్పటికపుడు రిపోర్టులు పంపించాలన్నారు. ఎన్నికల మ్యానువల్స్, హ్యాండ్ బుక్ లను, క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, అప్పుడే క్షేత్ర స్థాయిలో తలెత్తే పరిస్థితులను అధిగమించ గలుగుతారని వివరించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి వివక్ష చూపరాదని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు వారికి కేటాయించిన ప్రాంతంలో అందుబాటులో ఉండి, కింది స్థాయి సిబ్బందికి మార్గదర్శనం చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులకు రెండు సార్లు శిక్షణ ఇవ్వాలని కోరారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కోవిడ్ ప్రొటోకాల్ ను పాటించాలని తెలిపారు. పోలింగ్ బృందాలకు ఎన్నికల మెటీరియల్ పంపిణీ సందర్భంగా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. పోలింగ్ అనంతరం తక్షణమే కౌంటింగ్ చేయడానికి ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగార్జున సాగర్ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎం.వేణుగోపాల్ రెడ్డి, పి.అరుణ్ బాబు, ఆర్.గోవింద రావు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఎస్.వెంకటేశ్వర్,

నర్సీపట్నం సబ్ కలెక్టర్ ఎన్.మౌర్య, డిఆర్ఓ ఎ.ప్రసాద్, ఆర్డీవో లు సీతారామారావు, శివజ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## దేవాలయ ధర్మపరిరక్షణ సమితి పుష్పగిరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారు పర్యటన దృశ్యమాలిక



స్వామీజీ తో పాటు దేవాలయ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు మరుమాముల వెంకట రమణ శర్మ ఉపాధ్యక్షులు చింతపల్లి సుబ్రహ్మణ్యశర్మ పలువురు వేదపండితులు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు



సీతమ్మధార, వెంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పగిరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి ని దర్శించుకున్న విజయభాను ఎండి బేటే చంద్రశేఖర్



దేవాలయ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యాశంకర భారతీ స్వామి వారితో కలిసి ధర్మపరిరక్షణ యాత్రలో భాగంగా శ్రీకాకుళం జల్లా అరసవెల్లి శ్రీసూర్యనారాయణస్వామి దేవాలయ సందర్శనం....




దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ భ్రమరాంబ పుష్పగిరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతీ స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందిన సందర్భం



దేవాలయ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పీఠాధీశ్వరులు విద్యాశంకర భారతీ స్వామి వారితో కలిసి ధర్మపరిరక్షణ యాత్రలో భాగంగా విజయనగరం జిల్లా రామతీర్థం, శ్రీకాకుళం జల్లా అరసవెల్లి, శ్రీకూర్మం దేవాలయాల సందర్శనం....



దేవాలయ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పుష్పగిరి పీఠాధీశ్వరులు విద్యాశంకర భారతీ స్వామి వారితో కలిసి ధర్మపరిరక్షణ యాత్రలో భాగంగా మూడోరోజు తూర్పు గోదావరి జల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ సందర్శనం.



## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పరీక్షలు మే 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పరీక్షల షెడ్యూల్ విడుదల చేస్తూ ఇంటర్మీడియట్ బోర్డు సోమవారం ఓ ప్రకటన వెలువరించింది. మే 23వ తేదీ వరకు మొదటి, రెండో సంవత్సర పరీక్షలు జరగనున్నాయి. కరోనా ప్రభావంతో విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం పరిస్థితి కొంత మెరుగ్గా ఉండడంతో ప్రత్యక్ష తరగతులతో పాటు ఆన్‌లైన్ విధానంలో తరగతులు కొనసాగుతున్నాయి.

మే 5 నుంచి 23 వరకు ఇంటర్మీడియల్ పరీక్షలు జరుగుతాయి. వాటిలో 5 నుంచి 22 వరకు ఫస్టియర్ విద్యార్థులు, మే 6 నుంచి 23 వరకు సెకండియర్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అయితే అంతకుముందే మార్చి 31 నుంచి ఏప్రిల్ 24వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు షెడ్యూల్ ప్రకటించింది. అయితే పరీక్షల నిర్వహణ ఎలా చేస్తారనేది ఆసక్తిగా మారింది. కరోనా వ్యాప్తి కాకుండా ఇంటర్మీడియట్ బోర్డు చర్యలు తీసుకోనుంది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారి ఒకరు తెలిపారు. ఈ ఏడాది కోవిడ్ కారణంగా ఇంటర్ సిలబస్‌ను 30 శాతం తగ్గించడమే కాకుండా ఇంటర్ మొదటి ఏడాది పనిదినాలు 108కి కుదించారు. ఇంటర్ మొదటి ఏడాదికి సంబంధించి తరగతులు గతనెల 18వ తేదీన ప్రారంభమైన తరగతులు మే 4 వరకు కొనసాగుతాయి.









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com